www.velthuru.com

VELTHURU TELUGU DAILY

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

# వెలుతురు

తెలుగు దినపత్రిక

బుధవారం 22 జనవరి 2025

సంపుటి :06 సంచిక : 234 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH



## దావోస్ లో తెలంగాణ సీఎం సందడి

- దావోస్ లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 55 వ వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 21:** దావోస్‌లోని తెలంగాణ పెవీలియన్‌లో సందడి నెలకొంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ (wef) 55 వ వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలంగాణ పెవీలియన్ ప్రారంభించిన తర్వాత కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ నివాదంతో రెండో రోజు అనేక ఉత్తేజకరమైన, పెట్టుబడులకు ఆశాజనకమైన కార్యక్రమాలకు శ్రీకారం

2 లో..

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం




**హైదరాబాద్,జనవరి 21( వెలుతురు):** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం

2 లో..

## ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

- పక్కాగా తెలంగాణ భూ భారతి అమలు
- అధికారులతో సమీక్షలో సిఎస్ శాంతికుమారి




2 లో..

**హైదరాబాద్,జనవరి 21( వెలుతురు):** తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టంలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా

## కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

- కమిషన్ ముందు హాజరైన ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారావు
- రుణాలు, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపుపై ప్రశ్నలు
- సుదీర్ఘంగా విచారించిన జస్టిస్ ఘోష్ కమిషన్



2 లో..

## సీఎం విదేశంలో మంత్రులు ప్రక్క రాష్ట్రాలకు పర్యటనలు

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదంటూనే ప్రత్యేక విమానాల్లో ప్రయాణం**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 21:** రాష్ట్ర ముఖ్య మంత్రి విదేశాల్లో, రాష్ట్ర మంత్రులు ప్రక్క రాష్ట్రాల కు ప్రత్యేక విమానాలల్లో పర్యటనలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్ము ను ఇలా వృధా చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు, ఈ పర్యటనల వల్ల రాష్ట్రం కు వచ్చే ఆదాయం ఎంతో గని ఖర్చు మోపేడు అని ప్రజలు అనుకుంటున్నారు, తెలంగాణ రాష్ట్ర మంత్రులు ప్రత్యేక విమానంలో కర్ణాటక బయలుదేరిన 9 మంది రాష్ట్ర మంత్రులు ఓవైపు తెలంగాణ



9 లో..

# మాజీ సర్పంచులు అల్లాడుతున్నారు...

- ఇకనైనా పెండింగ్ బిల్లులు చెల్లించండి
- కలిసికట్టుగా పనిచేద్దాం.... అభివృద్ధి చేసుకుందాం
- కొట్లాడుకునే జమానా పోయింది
- గతంలో నన్ను ఏ కార్యక్రమానికీ పిలవలేదు
- బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫంక్షన్ హాలు ప్రారంభోత్సవంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు



**బెజ్జంకి మండలం వెలుతురు జనవరి 21:** “రాష్ట్రంలో మాజీ సర్పంచులంతా పెండింగ్ బిల్లులు రాక అల్లాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం వారి ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే ఆ బిల్లులను చెల్లంచి వేలాది మంది సర్పంచులను ఆదుకోవాలని కోరారు. జెండాలను, ఎజెండాలను, భేషజాలను పక్కనపెట్టి అభివృద్దే లక్ష్యంగా పనిచేద్దామని సూచించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలందిస్తోందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అభివృద్దే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో రూ.3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ భవన ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనేమన్నారంటే....

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసే ఉంటాం. అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నాం.

2 లో..

## కొర్రెముల గ్రామంలో కబ్జాదారుల కొర్రలు పీకిన ఎంపీ ఈటల

- భూ కబ్జాదారుడి పై చేయి చేసుకున్న ఎంపీ ఈటల
- ప్లాట్ల యజమానులకు న్యాయం జరిగేలా పోరాటం
- అధికారుల తీరు పై ఆగ్రహం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 21:** పోచారం మున్సిపాలిటీ పరిధిలో కొర్రెముల గ్రామంలో 1985 లో 149 ఎకరాలు భూమిని లేఅవుట్ చేసి 2076 మందికి అమ్మారు. కొన్న వారిలో మెజారిటీ ప్రజలు చిన్న ప్రభుత్వ ఉద్యోగులు.వారంతా బ్యాంకు లోన్ పెట్టి కొన్నారు. ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి.2006లో అక్రమ డాక్యుమెంట్ ను సృష్టించి గ్రామపంచాయతీ

10లో..

## బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం

- నగర మేయర్ విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం
- ఎమ్మెల్యే తలసాని నివాసంలో కార్పోరేటర్ల భేటీ
- హాజరైన నగర బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



2 లో..



2 లో..

## కుంభమేళాలో విఐపిల తాకిడి

- ఫిబ్రవరి 5న మోడీ రాక

**న్యూఢిల్లీ,జనవరి 21( వెలుతురు):** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి

## హైదరాబాదులో ఐటీ సోదాలు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 21:** ప్రముఖ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు , శిరీష్ , దిల్ రాజు కూతురు హన్సిత రెడ్డి నివాసాల తో పాటు మాంగో మీడియా సంస్థలోను మంగళ వారం ఐటి సోదాలు జరిగాయి,సంక్రాంతికి భారీ బడ్జెట్ తో గేమ్ చెంజర్, సంక్రాంతికి వస్తున్నాము ,సినిమాలు తీసిన దిల్ రాజు ప్రొడక్షన్స్. అలాగే పుష్ప2 మూవీ నిర్మాతలు మైత్రీ సంస్థ మీద కూడా ఐటి దాడులుజరిగాయి, మైత్రీ నవీన్, సీఈఓ,చెర్రీ, మైత్రి సంస్థ భాగస్వాముల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు.పుష్ప 2 వరల్డ్ వైడ్ గా దాదాపు 1850 కోట్ల కలెక్షన్స్ రాబట్టినట్లు ప్రచారం జరిగింది అలాగే మాంగో మీడియా సంస్థ లో సైతం సోదాలను అధికారులు నిర్వహించారు. అయితే సింగర్ సునీత భర్త రాము కు సంబంధిన సంస్థయే మాంగో అని అందరికి తెలిసిందే,



## రాహుల్ , ప్రియాంకలు శక్తి స్వరూపులు

- ఒకరు యువశక్తి....మరొకరు మహిళా శక్తి
- కీర్తించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**బెంగళూరు,జనవరి 21( వెలుతురు):** కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలను ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శక్తి స్వ్వారుపులగా కొనియాడారు. ప్రియాంక 'స్త్రీ శక్తి'కి, రాహుల్ గాంధీ 'యువ శక్తి'కి చిహ్నాలుగా పేర్కొన్నారు. కర్ణాటకలోని బెళగావిలో నిర్వహించిన 'గాంధీ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న ఖర్గే ప్రసంగించారు. 'స్వాతంత్ర్య పోరాటయోధులు కిత్తూరు రాణి చెన్నమ్మ, ఝాన్సీ లక్ష్మీ బాయ్‌తో



2 లో..

## పునరుత్పాదక ఇంధన రంగంలో గణనీయమైన ప్రగతి



2 లో..

- కర్బన ఉద్గారాల నియంత్రణకు క్లీన్ ఎనర్జీ ఏకైక పరిష్కారం
- సంప్రదాయేతర ఇంధన రంగంలో పెట్టుబడులే లక్ష్యం
- దావోస్ వేదికగా చర్చల్లో మంత్రి లోకేశ్ స్పష్టీకరణ

**దావోస్,జనవరి 21( వెలుతురు):** ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్ వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు. డబ్ల్యూఈఎఫ్ వేదికగా స్వనీతి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. 'పర్యావరణ పరిరక్షణ – వాతావరణ ఉద్యమ భవిష్యత్' అంశంపై సమావేశంలో చర్చించారు. పోర్చుగల్ ప్రధాని, జోర్డాన్ క్వీన్, యునెస్కో సైంటిస్ట్ తదితరులు హాజరయ్యారు.ఈ

# బెలగావి లో జరిగిన జై బాపు- జై భీమ్- జై సంవిధాన్ లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి

- మరో 8 మంది రాష్ట్ర మంత్రులు





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 21:**

కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాంధీజీ బాధ్యతలు స్వీకరించి 100 సంవత్సరాలు అయినా తరుణంలో ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే అధ్యక్షతన కర్ణాటక రాష్ట్రం బెలగావి లో జరిగిన జై బాపు–జై భీమ్–జై సంవిధాన్ సదస్సు లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు 8 మంది రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు, మహాత్మా గాంధీజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది ఆ తర్వాతే మనకు రాజ్యాంగం వచ్చింది రాజ్యాంగం మనందరికీ పవిత్రమైనదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ఆ రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం.మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్ల కృషిని గుర్తుచేసుకుందామని భట్టి విక్రమార్క చెప్పారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులతో పాటు ఏ ఐ సి సి నేతలు ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్య నేతలతో పాటు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రతిష్ఠాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

నిర్వహిస్తోందని సిఎస్ శాంతికుమారి అన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు కార్యాచరణ చేయాలన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 పై మంగళవారం సచివాలయంలో వర్క్ షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 వివరించేందుకే ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భూ భారతి చట్టం, 2025పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీకరించడంతో పాటు జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సమగ్ర భూసంస్కరణలు తీసుకురావడమే ప్రభుత్వ విజన్ అని అన్నారు. ఈ చట్టం సమర్థవంత మైన వ్యవసాయ భూ పరిపాలన విధానాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 19 రాష్ట్రాల్లో అనుసరిస్తున్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని అనుసరించి 2024 జూలై 1న ముసాయిదా చట్టాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజల నుండి వచ్చిన పలు సూచనలను స్వీకరించిన తరువాతే ఈ చట్టంను రూపొందించామని ఆయన తెలియజేశారు. శాసనసభ ఆమోదం పొందిన ఈ చట్టాన్ని గౌరవనీయులైన గవర్నర్ కూడా ఆమోదించడంతో ఈ నెల 4న గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందన్నారు. యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్‌ను తయారు చేయడంతో పాటు అవసరమైన నియమ, నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ –2025 ద్వారా రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్దేశించిన ముఖ్యాంశాలను వివరించారు. సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ లు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, రాష్ట్ర వినియోగదారులకు స్వచ్ఛమైన, విశ్వసనీయమైన,సరసమైన విద్యుత్‌ను అందించడానికి కృషి చేస్తూ, రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం ఈ విధానం లక్ష్యం అన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రిజ్వీ, క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శులు లోకేష్ కుమార్, యోగితా రాణా, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీశ్, ఇతర అధికారులు వర్క్ షాప్‌కు హాజరయ్యారు.

## దావోస్ లో తెలంగాణ సీఎం సందడి

చుట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు తో కలిసి తెలంగాణ పెవీలియన్‌లో యునిలివర్ ఇన్‌కార్పొరేషన్ (భారత్‌లో హిందుస్తాన్ లీవర్) గ్లోబల్ సీఈవో హెయిన్ షూమేకర్ సమావేశం కానున్నారు. అలాగే గ్లోబల్ పబ్లిక్ పాలసీ, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (@%Amazon Web Services), సిఫీ టెక్నాలజీస్ (Sify Technologies), స్కైరూట్ ఎయిరోస్పేస్ (Skyroot Aerospace), ఎజిలిటీ (Agility), యూపీఎల్ ఎల్ టి డి (UPL Ltd) వంటి అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశాలు, చర్చలు ప్రారంభం కానున్నాయి. అనంతరం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII) సారథ్యంలో వివిధ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు, ప్రధానంగా ఐటీ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు జరుపనున్నారు,

## పునరుత్పాదక ఇంధన రంగంలో గణనీయమైన ప్రగతి

సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'సంప్రదాయేతర ఇంధన రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు ప్రయత్నాలు చేస్తున్నాం. కర్బన ఉద్గారాల నియంత్రణకు క్లీన్ ఎనర్జీ ఏకైక పరిష్కారం. సుస్థిర శక్తి వనరుల్లో ప్రపంచ అగ్రగామి కావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీ గణనీయమైన ప్రగతి సాధించింది. భారత ప్రభుత్వం ఇటీవల ఏపీలో నాలుగు సోలార్ పార్కులు ప్రకటించింది. హరిత, ఇంధన పర్యావరణ వ్యవస్థ స్థాపనే ఏపీ లక్ష్యం. ఇందుకోసం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రకటించాం అని అన్నారు. పునరుత్పాదక శక్తి రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ఈ విధానాన్ని తీసుకొచ్చాం. తద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజీ పవర్ ప్రాజెక్టుల కోసం 29 ప్రాంతాలు గుర్తించాం. ప్రపంచంలోనే అతిపెద్ద ఐఆర్ఈఎస్‌పీ ప్రాజెక్టు ఏపీలో ఉంది. 2030 నాటికి 18 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పునరుత్పాదక రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాం' అని లోకేశ్ తెలిపారు. బహుళజాతి ఐటీ సంస్థ సిస్కో వైస్ ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్‌తో లోకేష్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో సిస్కో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ (ఉఅఅ) ఏర్పాటు చేయాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పరిసరాల్లో అనువైన స్థలంతో పాటు ప్రతిభ కలిగిన ఐటీ వృత్తి నిపుణులు అందుబాటులో ఉన్నారని చెప్పారు. అమెరికాలోని భారతీయ ఐటీ వర్క్‌ఫోర్స్‌లో 25 శాతానికి పైగా తెలుగువారే ఉన్నారన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో నైపుణ్యాభివృద్ధి ద్వారా డీప్–టెక్ హబ్‌గా ఏపీని మార్చడంపై దృష్టి సారించినట్లు చెప్పారు.అన్ని విధాలుగా అనుకూలతలు కలిగిన ఏపీలో కంపెనీ తయారీ నెట్‌వర్క్‌ను విస్తరించాలని కోరారు. ఏఐ, నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీలో అత్యంత నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని ఫ్రాన్సిస్‌ను కోరారు. లోకేశ్ విజ్ఞప్తిపై ఫ్రాన్సిస్ సానుకూలంగా స్పందించారు. ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై కంపెనీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఫిలిప్ మోరిస్ సౌత్ ఈస్ట్ ఆసియా వైస్‌ఛైర్‌పర్సన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఏపీలోని గుంటూరు అనువుగా ఉంటుందన్నారు. పొగాకు బోర్డు, రైతుల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఏపీ ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఫిలిప్ మోరిస్ సంస్థ తెలిపింది.

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

**హైదరాబాద్,జనవరి 21(ఆర్ఎన్ఎ):**

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ సుదీర్ఘంగా కొనసాగింది. సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి మంగళవారం నుంచి కమిషన్ విచారణను ప్రారంభించింది. దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ ఛైర్మన్ పిసి ఘోష్ అడిగారు. రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ఆయనను ముందు ప్రశ్నలు ఉంచారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, లోన్స్, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపు, వడ్డీల చెల్లింపులపై వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బ్జడెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారు? కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అని కమిషన్ ప్రశ్నించింది. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా.. పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదు, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు.కార్పొరేషన్‌కు నిధులు ఎలా వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. బడ్జెట్ కేటాయింపులు, లోన్స్ ద్వారా నిధులు సమకూర్చినట్లు రామకృష్ణారావు సమాధానం ఇచ్చారు. కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారన్న కమిషన్ ప్రశ్నకు.. పరిశ్రమలకు, ఇతర అవసరాలకు నీళ్లు అమ్మి రెవెన్యూ జనరేట్ చేయడమే ప్రాజెక్ట్ లక్ష్యమని రామకృష్ణ చెప్పినట్లు సమాచారం. డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా అని రామకృష్ణను కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. డిజైన్లను అప్రూవల్ చేసే సమయంలో నిబంధనలు పాటించలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీతో ఎప్పుడూ సమావేశం కాలేదని, కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు రామకృష్ణారావు చెప్పారు. ప్రాజెక్ట్ తొందరగా కట్టారు కానీ నిబంధనలు పాటించలేదని కమిషన్ అడిగింది. అలాగే అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పాలసీస్ పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా.. దానికి రామకృష్ణారావు తెలియదని సమాధానం ఇచ్చారు. ప్రాజెక్టుకు సంబంధించిన ÷ల్స్ ప్రాపర్‌గా కేబినెట్ ముందుకు రాలేదని.. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదని కమిషన్ అడిగింది. నిబంధనలు పాటించకుండా విడుదల చేసిన నిధుల రికార్డులను రామకృష్ణారావుకు కమిషన్ చూపించింది. ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులను సరిగా మెయింటెయిన్ చేయలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గ్యారెంటీతోనే కార్పొరేషన్ లోన్స్ తీసుకుందని రామకృష్ణ తెలిపారు. 2024– 25 ÷నాన్షియల్ ఇయర్లో రూ.7382 ప్రిన్సిపల్ అమౌంట్‌కు రూ.6519 కోట్ల వడ్డీ చెల్లించామని ఆయన వెల్లడించారు. 9 నుంచి 10.5 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని కమిషన్‌కు రామకృష్ణా రావు తెలిపారు. కాగా.. గతంలోనే ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు, ఇంజనీర్లతో అఫిడవిట్‌లను తీసుకుంది కమిషన్. ఆ అఫిడవిట్‌లను ముందు పెట్టుకునే కమిషన్ బహిరంగ విచారణ చేస్తోంది. గత జూలైలోనే విచారణకు రావాల్సిందిగా రామకృష్ణారావుకు కమిషన్ నోటీసులు ఇచ్చింది.

# మాజీ సర్పంచులు అల్లాడుతున్నరు...

కొట్లాడుకునే జమానా పోయింది. గతంలో నన్ను ఏ అభివృద్ధి కార్యక్రమానికి పిలవకపోయేవారు. ఈసారి పిలిచారు. వచ్చిన. మంగళవారం రోజున రూ.3 కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. తెలంగాణలో 30 లక్షల మంది రైతులకు ఏటా రూ.6 వేల చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నం. యూరియా కొరత లేకుండా చేస్తున్నాం. అట్లాగే ఎరువుల మీద ఇప్పటి వరకు దాదాపు రూ.30 వేల కోట్ల రూపాయల సబ్సిడీని తెలంగాణ రైతులకు అందించిన ఘనత మోదీగారిదే. ఒక్కో యూరియా బస్తా మీద రూ. 2,236 లు సబ్సిడీ ఇస్తున్నాం. రామగుండంలో యూరియా పరిశ్రమ ఏర్పాటు చేసి ఎరువుల కొరత అనేది లేకుండా, చెప్పులు లైన్లో పెట్టి రోజుల తరబడి ఎదురుచూసే పనిలేకుండా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. యూరియా బస్తాలు మోసే పనిలేకుండా నానో యూరియా ప్యాకేట్లను అందిస్తోంది. అట్లాగే ఈ వేదిక మీద కోరుతున్నా...రాష్ట్రవ్యాప్తంగా 12వేల 769 మంది తాజా మాజీ సర్పంచులున్నరు. వీళ్లందరికీ దాదాపు 13 వందల కోట్ల రూపాయలు బిల్లులు రావాలి. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకుగాను ఒక్కో సర్పంచుకు 5 లక్షల నుండి కోటి రూపాయల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇయాళ ఏ గ్రామానికి వెళ్లినా పల్లె ప్రగతి,.రైతు వేదిక, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, హరిత వనం, కమ్యూనిటీ హాల్,.హైమాస్ లైట్స్, అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు వంటి అభివృద్ధి కార్యక్రమాలన్నీ కళ్ల ముందే కన్పిస్తున్నాయి. ఇవన్నీ జరిగాయంటే అది తాజా మాజీ సర్పంచులవల్లే. గ్రామ పంచాయతీల్లో ఆయా అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిధులను విడుదల చేయడంవల్లే ఈ అభివృద్ధి సాధ్యమైంది. కానీ చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులివ్వకుండా మాజీ సర్పంచులను వేధించడం సరికాదు. వాళ్లను బాధను అర్థం చేసుకుని వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని కోరుతున్నా. రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందనే భావిస్తున్నా. మానకొండూరు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చాలా తెలివైనోడు(నవ్వుతూ). గతంలో గన్నేరు వరం బేగంపేట రోడ్డు నిర్మించాలని నా వెంట పడ్డారు. అది శాంక్షన్ కాగానే ఇప్పుడు గన్నేరువరంపై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. తప్పకుండా ఆ దిశగా చర్యలు తీసుకుంటాం. అందరదూ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఎక్కువగా కొట్లాడితే, ఆవేశ పడితే ఆరోగ్యం ఖరాబైతది. ఎన్నికలప్పుడే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే ఎజెండా. నాకైనా ఓట్లేసింది ప్రజలే. కవ్వంపల్లి సత్యనారాయణకైనా, గెలిచిన బీఆర్ఎస్ నేతలకైనా ఓట్లేసింది ప్రజలే. కాబట్టి అందరం కలిసి ప్రజల కోసమే పనిచేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నది నా ఉద్దేశం. మేమైతే ఎలాంటి బేషజాలు లేకుండా పనిచేస్తాం. ఎక్కడైనా సర్వసభ్య సమావేశం పెడితే కొట్టుకునే పరిస్థితి వచ్చింది. అది సరికాదు. మన దగ్గర ఇకపై అలాంటి పరిస్థితి రావొద్దు. కలిసి కట్టుగా పనిచేసి ప్రజల కోసం పనిచేద్దాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ప్రజా సమస్యలను పరిష్కరిద్దాం. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తేలికగా రుణాలు పొందే వెసులు బాటు ఉంది. దానిని వినియోగించుకోవాలని రైతులను కోరుతున్నా. అట్లాగే లోన్లు తీసుకున్న వారంతా సకాలంలో చెల్లిస్తే.. మిగిలిన వాళ్లకు కూడా ఈజీగా లోన్లు ఇచ్చే అవకాశముంది. తద్వారా ప్రాథమిక సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుతున్నా. కార్పొరేట్ స్థాయిలో ఫంక్షన్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించిన శరత్ రావును అభినందిస్తున్నా. గతంలో గన్నేరువరం బెజ్జంకి రోడ్డు విషయంలో ఎవరో రాసి ఇచ్చిన దానిని చూడకుండా అప్పటికప్పుడు చదివిన. ఆ తరువాత ఇక్కడోళ్లే నా దిష్టిబొమ్మలు తగలబెట్టారు. కొందరైతే నా చావును కూడా కోరుకున్నారు. ఈసారి అట్లాకాకుండా అన్ని ఆలోచించే హామీలిస్తా. మీరు రాసిచ్చిన దానిపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటా.

## సీఎం విదేశంలో మంత్రులు ప్రక్క రాష్ట్రాలకు పర్యటనలు

రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తుంటే మరో వైపు తెలంగాణ రాష్ట్ర మంత్రులు ప్రక్క రాష్ట్రాలకు పర్యటనలకు వెళు న్నారు, అయితే సీఎం విదేశీ టూర్లు.. మంత్రులు పక్క రాష్ట్రాలకు టూర్లుపై రాష్ట్ర ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు, ప్రజా పాలన పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు, కాగా తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రక్క రాష్ట్రం బెళగావిలో సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొనేందుకు ప్రత్యేక విమానంలో బయలుదేరిన మంత్రులు వెళ్లారు, నగరంలోని బేగంపేట నుండి ప్రత్యేక విమానంలో 9 మంది మంత్రులు బయలుదేరారు. వీరిలో ఇద్దరు మహిళా మంత్రులు కాగా మరో ఏడుగురు మంత్రులు ఉండగా మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ కాగా మిగితా మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణా రావు,పొన్నం ప్రభాకర్ లు ఉన్నారు,

## బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం

**హైదరాబాద్,జనవరి 21(ఆర్ఎన్ఎ):**


బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆ పార్టీ నిర్ణయించింది. మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ నివాసంలో నగర ఎమ్మెల్యేలు దాదాపు రెండు గంటల పాటు సమావేశమై.. ఈ అంశంపై చర్చించారు. అందులోభాగంగా జీహెచ్ఎంసీలో తమకున్న కార్పొరేటర్ల సంఖ్య బలంతోపాటు అవిశ్వాసం పెట్టేందుకు సంఖ్య ఎంత అవసరమనే కోణంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు చర్చించారు. ఎక్స్ అఫిషియో సభ్యులు మినహా మిగతా సభ్యులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే.. జీహెచ్ఎంసీపై పట్టు జారకుండా ఉండేదుకు బీఆర్ఎస్ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. 2020, డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. భారీగా డివిజన్లను కైవసం చేసుకొంది. దీంతో బంజారా హిల్స్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా జీ విజయలక్ష్మి ఎన్నికయ్యారు. ఆమె బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేకే కుమార్తె కూడా కావడంతో.. గద్వాల్ విజయలక్ష్మిని మేయర్ పదవి వరించింది. అయితే 2023 ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సైతం హస్తం గూటికి చేరారు. లా బీఆర్ఎస్ పార్టీకి కేకేతోపాటు ఆయన కుమార్తె, మేయర్ జీ విజయలక్ష్మి రాజీనామా చేసి... హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. ఈ నేపథ్యంలో మేయర్ జీ విజయలక్ష్మిపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేపట్టింది. అదీకాక ఈ ఏడాది చివరకు జీహెచ్ఎంసీ కౌన్సిల్ పదవి కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మళ్లీ జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం సంకల్పించింది. రోవైపు గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు డివిజన్లను మాత్రమే గెలుచుకొంది. కానీ రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వారి సంఖ్య19కి చేరింది. మరోవైపు ఈ ఏడాది చివరల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. ఇంకోవైపు గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, బీజేపీలు సరి సమానంగా ఎంపీ స్థానాలను గెలుచుకొన్నాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు సైతం దక్కలేదు. అలాగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సైతం మేయర్ పీఠం హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళిలతో సిద్దమవుతోన్నారు.

## కుంభమేళాలో వివిపిల తాకిడి

13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి కొనసాగుతోంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## రాహుల్ , ప్రియాంకలు శక్తి స్వరూపులు

ప్రియాంకను ప్రజలు పోల్చుకుంటున్నారు. ప్రియాంక స్త్రీ శక్తికి చిహ్నం. ఆమె ఎంతో దృఢమైన మహిళ. తన తండ్రి రాజీవ్ గాంధీ మరణం తర్వాత ఆమె తన కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చారు. బెళగావి బిడ్డ కిత్తూరు రాణి చెన్నమ్మ గొప్ప మహిళ. ఆమె ప్రజల కోసం ఎంతో పోరాటం చేశారు. ప్రస్తుతం భాజపా, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రియాంక పోరాడుతున్నారు' అని ఖర్గే పేర్కొన్నారు. 'ప్రియాంక స్త్రీ శక్తికి.. రాహుల్ గాంధీ యువశక్తికి చిహ్నం. మేమంతా ప్రజల వెంటే ఉంటాం' అని అన్నారు. ఈ సందర్భంగా ఖర్గే ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు చేశారు. వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబమే లక్ష్యంగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.



# ఈనెల 24న కరీంనగర్ కు కేంద్ర మంత్రి ఖట్టర్ రాక

- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ఖట్టర్
- భారీ బహిరంగ సభలో పాల్గొనున్న కేంద్ర మంత్రి
- డంప్ యార్డ్ ను పరిశీలించనున్న ఖట్టర్
- బహిరంగ సభాస్థలిని సందర్శించిన బండి సంజయ్
- ఖట్టర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరిన సంజయ్



**కరీంనగర్ వెలుతురు జనవరి 21:**
కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఈనెల 24న కరీంనగర్ కు రానున్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ప్రధానంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీలో చేపట్టిన 24 గంటల పాటు నిరంతరాయంగా తాగు నీటి సరఫరా కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించనున్నారు. వీటితోపాటు అంబేద్కర్ స్టేడియంలో రూ.22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను ప్రారంభిస్తారు. అట్లాగే రూ.8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను ప్రారంభిస్తారు. అనంతరం రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన రాజీవ్ పార్క్ అభివృద్ధి పనుల ప్రారంభిస్తారు. అట్లాగే నగరంలోని ఆంబోతు వీర్యం కేంద్రం వద్ద పద్మా నగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్' భవనాన్ని ప్రారంభిస్తారు. దీంతోపాటు రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ క్లాస్ రూమ్ ల ను ప్రారంభిస్తారు. సుభాష్ నగర్ పాఠశాలలో రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ డిజిటల్ క్లాస్ ను ప్రారంభిస్తారు. అనంతరం కరీంనగర్ బైపాస్ రోడ్డు వద్దనున్న డంప్ యార్డ్ ను సందర్శిస్తారు. డంప్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటారు. అక్కడి నుండి నేరుగా హౌజింగ్ బోర్డు కాలనీ విచ్చేసి బహిరంగ సభలో పాల్గొంటారు. కేంద్ర మంత్రి ఖట్టర్ రాకను పురస్కరించుకుని స్థానిక ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు, కమిషనర్ చాహత్ బాజ్ పేయి అంబేద్కర్ స్టేడియం వద్ద నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, మార్వాడీ గవర్నమెంట్ స్కూల్, హౌజింగ్ బోర్డులో నిర్వహించబోయే బహిరంగ సభా స్థలి, డంప్ యార్డ్ ప్రాంతాలను సందర్శించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. అట్లాగే హౌజింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభాస్థలి ప్రాంగణాన్ని సందర్శించారు. కేంద్ర మంత్రి ఖట్టర్ తొలిసారి కరీంనగర్ వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా బండి సంజయ్ కోరారు.

## ఢిల్లీ కాంగ్రెస్ ప్రచారానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 21:**
కాంగ్రెస్ పార్టీ మహిళా జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ తరపున ఢిల్లీలో ప్రచారం చేయడానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు తరలి వెళ్లారు, అల్కా లాంబ ఎమ్మెల్యేగా నిలబడినందున అక్కడ ఆమె తరపున ప్రచారం చేయడానికీ రాష్ట్రమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో అక్కడ క్యాంపైనింగ్ చేయడానికి వెళ్లిన తెలంగాణ నుంచి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, రాష్ట్ర డిస్టిక్ కో ఆర్డినేటర్ పద్మా, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మల, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోల్ల లక్ష్మీ , సుగుణ తదితరులు ఢిల్లీ వెళ్లడం జరిగింది.

## తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించిన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి...



**కూకట్ పల్లి జనవరి 21 వెలుతురు:**
కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ & స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రీడల పట్ల యువకులు, యువతులను ప్రోత్సహిస్తున్న శేరి సతీష్ రెడ్డిని హరి వర్ధన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన పార్టీ అధ్యక్షులుకు సన్మానాలు : ఎంపీ కొండ




**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 21:**
రంగారెడ్డి జిల్లా పెద్ద గోల్కొండ నాగారం లో జరిగిన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మీటింగ్ లో సంవిధాన్ గౌరవ అభియాన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం ను పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు అండగా నాయకులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి కొత్తగా నియమితులైన మున్సిపల్ ,అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మున్సిపల్ అధ్యక్షులు మాజీ మండల అధ్యక్షులను ముఖ్య అతిథి గా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల.జిల్లా నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

## సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ

- ఎమ్మెల్యే గోపీనాథ్ తీరుపై కార్పోరేటర్ల ఆగ్రహం

**హైదరాబాద్,జనవరి 21( వెలుతురు):**
నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రోటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి , మంత్రుల ఫోటోలతో ప్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు.




# సంపాదకీయం..

## కాలుష్యంపై కానరాని హామీలు !

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప నేత అరవంఇద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్టాత్మకం కాబోతు న్నాయి. పార్టీ నేతలతంతా జైలుకు వెల్లి రాడం,. కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు వచ్చే నెలలో జరుగబోతున్నాయి. అయితే అటు బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధంగా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడంలేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశరాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకం గా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజీవ్రాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచం లోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, **2047** నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్థాలు, ఇవికాకుండా కాలుష్యానికి కారనం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజీవ్రాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో **2014** నుండి వరుసగా మొత్తం **7** లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజీవ్రాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు.అంతేగాని, ఢిల్లీ రూపురేఖల ను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు.గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది. ఢిల్లీ తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేకపోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజీవ్రాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడు తుంది. పైగా పలు రాష్టాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది, ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. ముఖ్యంగా ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం వంటి అంశాలు బిజెపి నుండి యువతను, మధ్యతరగతి ప్రజలను దూరం చేస్తుంది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజీవ్రాల్, అఖిలేష్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజీవ్రాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తం చేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది.

## ఆహ్లాదం..'చీమలతిప్ప' ద్వీపం



కృష్ణా నదిలోని శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువన ఉన్న చీమలతిప్ప ద్వీపం.. చుట్టూ నీరు, మధ్యలో చిట్టడవిని తలపించేలా పచ్చదనంతో పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం అమరగిరి నుంచి నదిలో అంకాలమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో ఈ ద్వీపం కనిపిస్తుంది. ఏపీలోని నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలం పరిధిలో ఈ ద్వీపం ఉంది. 50కి పైగా మత్స్యకార కుటుంబాలు ఇక్కడ తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నాయి. నదిలో చేపల వేటే వీరి జీవనాధారం.

# మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ ఎన్నికలు

- **ఆప్ ప్రజాదరణకు గండికొట్టేలా బిజెపి యత్నాలు**
- **సిఎం అభ్యర్థిని ప్రకటించడంలో పార్టీల వైఫల్యం**




**న్యూఢిల్లీ,జనవరి21( వెలుతురు):**
ఏ రాజకీయ పార్టీ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రజల ముందు ఉంచలేని పరిస్థితుల్లో ఢిల్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ అధికార పార్టీకి ఎదురులేని నాయకుడైనప్పటికీ చట్టపరమైన చిక్కుల కారణంగా వారు ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చెప్పలేకపోతున్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండింటికీ దేశ రాజధానిలో తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడానికి ప్రజాదరణ పొందిన లేదా బలమైన నాయకుడే లేరు. స్థానిక నాయకత్వం లేకపోవడంతో, వారు ఓటర్లను ఆకర్షించడానికి బయటి నుండి 'దిగుమతి చేసుకున్న' నాయకులు లేదా తమ హైకమాండ్‌లపై ఆధారపడుతున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి చాలా ముందుగానే తన అభ్యర్థులందరినీ ప్రకటించడం ద్వారా ఆప్ సౌకర్యవంతమైన స్థితిలో ఉండగా, అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ చివరి వరకు తికమకపడుతున్నాయి. అంతర్గత కలహాలు, బలమైన అభ్యర్థులను గుర్తించడంలో అనిశ్చితి వారి ఎంపికలను కష్టతరం చేశాయి. మొదట్లో, బిజెపి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని సిఎం అభ్యర్థి కాబోతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల బలమైన వ్యూహాత్మక నిర్వహణతో హర్యానా, మహారాష్ట్రలలో గొప్ప ప్రయోజనం పొందిన తర్వాత, బిజెపి ఇప్పుడు సొంతంగా సిఎం అభ్యర్థులను ప్రకటించే సాహసం చేయలేకపోతోంది.మాజీ ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడిని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడం ద్వారా బిజెపి గతంలో ఒకసారి తప్పటడుగు వేసింది. ఓటర్లను లేదా బిజెపి కేడర్‌ను కూడా ఆమె ఉత్సాహపరచడంలో విఫలమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆమె పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత, ఆమె ప్రజాజీవితంలో ఎక్కడా కనిపించలేదు. అరవింద్ కేజీవ్రాల్ అధికార ఆప్‌కి కిరీటం లేని నాయకుడు కావడంతో సాధారణంగా అందరూ ఆ పార్టీ ముఖ్యమంత్రిగా భావిస్తున్నప్పటికీ ఆయన చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆయన అధికారిక ఫైళ్లపై సంతకం చేయలేరు లేదా సిఎం కార్యాలయంలోకి ప్రవేశింపలేరు.దానితో ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆప్ చెప్పలేకపోతున్నది. దానితో బిజెపి మార్గంలో ఆప్ కేజీవ్రాల్, సిఎం ఆతిశీ అనే డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ప్రస్తావిస్తున్నారు.

కేజీవ్రాల్ ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రజలను 'ద్వేషిస్తున్నాడని' ఆరోపించడంపై దృష్టి సారించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి తీసుకువచ్చిన నమోదిత ఓటర్లలో అకస్మాత్తుగా, వివరించలేని పెరుగుదల ఉందని ఆప్ అభ్యంతరాన్ని వ్యక్తం చేయడాన్ని వారు ఈ విధంగా ఉపయోగించుకునే ప్రయత్నాలు చేశారు. ఏదో ఒక దుష్ప్రచారంతో ఆప్‌ను ఆత్మరక్షణలో పడవేసి ప్రయత్నం కాకుండా నేరుగా ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునే విధంగా బిజెపి ప్రచారం చేయలేకపోతున్నారు. చివరకు ప్రధాన మంత్రి సైతం వ్యక్తిగత విమర్శలతో కేజీవ్రాల్ ప్రభావం ప్రజలపై తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

# ట్రంప్ దూకుడు నిర్ణయాలు

- **పలు అంశాలపై కీలక ఆదేశాలు**
- **దస్త్రాలపై వెనువెంటనే సంతకాలు**



**వాషింగ్టన్,జనవరి21( వెలుతురు):**
రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పారిస్ ఒప్పందం నుంచి బయటకు రావడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం, దేశంలో వాక్ స్వాంతంత్యం÷-రపై ఉన్న సెన్సార్ తొలగింపు, కొన్ని రోజులపాటు అధికారులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ఉత్వర్వులు జారీ చేశారు. జో బైడెన్ ప్రభుత్వం జారీ చేసిన దాదాపు 78 నిర్ణయాలను రద్దుచేస్తూ డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జారీ చేశారు. చైనా నుంచి పనామా కాలువను తిరిగి చేజిక్కుంచుకుంటామని స్పష్టం చేశారు. దాంతో చైనాతో వివాదానికి ముగింపు పలికే ప్రసక్తే లేదనే సంకేతాలు వచ్చాయి. కొన్ని ఉత్వర్వులు జారీ చేసిన అనంతరం ట్రంప్ కొన్ని పెన్నులను గాల్లోకి విసరగా అక్కడున్న వారు వాటిని అందుకునేందుకు పోటీ పట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లుగా ప్రకటిస్తూ ఉత్వర్వులపై ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలిరోజే డబ్ల్యూహెచ్‌వోతో సంబంధాలను తెంచుకోవడం ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలతో ఒకటి. మెక్సికో గల్ఫ్‌ను అమెరికా గల్ఫ్‌గా పేరు మార్చే పక్రియ ప్రారంభ మైంది. ఇందుకు సంబంధిచిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. చైనా ఉత్పత్తులపై ప్రస్తుతానికి మినహాయింపు ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో, కెనడాలపై ఉక్కుపాదం మోపారు. ఫిబ్రవరి 1 నుంచి మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం పన్నులు విధిస్తూ ట్రంప్ ఉత్వర్వులు జారీ చేశారు. సరిహద్దులో అక్రమ వలసల్ని నివారించకపోతే తీవ్ర నిర్ణయాలు తీసుకుంటానని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. గతంలో అమెరికాలో జన్మించే పిల్లలకు దేశ పౌరసత్వం లభించేది. ఈ చట్టాల్లో సవరణ తీసుకొస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. దేశంలోకి తల్లిదండ్రులు అక్రమంగా ప్రవేశిస్తే.. వారికి జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇవ్వకూడదని ప్రకటించారు. ఇప్పటివరకూ దేశంలోకి అక్రమంగా వచ్చిన వారికి పుట్టిన సంతానానికి సైతం పౌరసత్వం లభించేలా ఉన్న అమెరికా చట్టాలలో ట్రంప్ ప్రభుత్వం మార్పులు తీసుకొస్తుంది. అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ ఎన్నిక అనంతరం క్యాపిటల్ లో జరిగిన దాడి కేసులో ఇరుక్కున్న రిపబ్లికన్లకు ఊరట కల్పించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణం చేసన ట్రంప్ ఎన్నికల హామీ మేరకు 2021 జనవరి 6 నాటి దాడుల్లో పాల్గొన్న 1500 మందికి క్షమాభిక్ష కల్పిస్తూ, వారిపై పెండింగ్‌లో ఉన్న కేసులు కొట్టివేయాలని అటార్నీ జర్నల్‌ను ఆదేశించారు. బైడెన్ హయాంలో దేశంలో వాక్ స్వాతంత్యం÷-రపై కొంతమేర నియంత్రణ ఉండేది. చట్టప్రకారం హద్దు దాటి మాట్లాడేందుకు అవకాశం లేదు. తాజాగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ దేశంలో వాక్ స్వాతంత్యం÷-రపై సెన్సార్ తొలగిస్తూ సంతకం చేశారు. చైనా ఆధీనంలో ఉన్న పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ప్రకటించారు. పరిపాలనలో తనకు పూర్తి నియంత్రణ వచ్చే వరకు అధికారులు సొంతంగా ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.

### కేంద్రం నుంచి బడ్జెట్ కేటాయింపులపై ఆశ

- **రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులపై శాఖల కసరత్తు**

**అమరావతి,జనవరి21( వెలుతురు):**
కేంద్రం ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో ప్రతిపాదనలకు సింబంధించి ఇప్పటికే నివేదికలు అందచేశారు. కేంద్రం నుంచి వివిధ రంగాలకు రాబట్టాలనుకున్న మొత్తాలకు లెక్కలు వేసి పంపించారు. ఇక రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులకు సంబంధించి కసరత్తుచేస్తున్నారు. వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం అన్ని శాఖలు కసరత్తు ముమ్మరం చేస్తున్నాయి. కీలక శాఖల నురచి ఇరదుకోసం భారీ ప్రతిపాదనలే సిద్ధమవుతున్నట్లు తెలుస్తోరది. అది ఎంతలా అరటే కేటాయిరపులకు వీలు కాని విధంగా ఈ ప్రతిపాదనలు ఉరటున్నట్లు సమాచారం. వాస్తవానికి కావాల్సిన మొత్తం కన్నా అధికంగా నిధులు కోరుతున్నట్లు తెలిసిరది. ప్రధానంగా కొన్ని పెద్ద శాఖలు సిద్ధం చేస్తున్న ప్రతిపాదనలైతే వేల కోట్లలో ఉరటున్నట్లు సమాచారం. ఫిబ్రవరి మూడో వారంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికోసం ఇప్పటికే అన్ని శాఖలకు ఆర్థికశాఖ నిర్దిష్ట మార్గదర్శకాల తో సర్క్యులర్ జారీ చేసిరది. ఏయే రంగాల్లో, ఎలారటి తరహాలో ప్రతిపాదనలు పంపిరచాలన్నది కూడా స్పష్టం చేసిరది. అనేక శాఖలు ఈ మార్గదర్శకాలను పట్టిరచుకోకుండానే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారర. ప్రధానంగా నీటిపారుదల, పంచాయితీరాజ్, పట్టణాభివృద్ధి, విద్య, వైద్యం వంటి శాఖలు తయారుచేస్తున్న ప్రతిపాదనలు పరిమితి దాటి ఉరటున్నట్లు తెలిసింది. అలాగే చిన్న చిన్న శాఖలు కూడా అవసరాలకు మిరచే ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు తెలుస్తోరది.

గతేడాది వ్యయానికి అనుగుణంగానే కొత్త ప్రతిపాదనలు ఉరడాలన్నది ఆర్థికశాఖ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొంది. కేటాయిరచిన నిధులు ఎరత, విడుదల చేసిన మొత్తం, అరదులో ఖర్చు చేసినది ఎరత అన్నది అధ్యయనం చేసిన తరువాతే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్దేశించింది.

## ఎల్లమ్మచెరువు లో దోమల నివారణ చర్యలు చేపట్టిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి జనవరి 21 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు జయ నగర్ కాలనీ వాసులు దోమల బెడద సమస్య ఎక్కువగా ఉందని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ వెంటనే ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కొరకు ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్ ను చెరువులో వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు ఆయిల్ బాల్స్ ను చెరువులో వేయడం వల్ల లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయి కాబట్టి వ్యాప్తి జరగకుండా నియంత్రించవచ్చని అన్నారు. ఎల్లమ్మచెరువులో గుర్రపు డెక్క పెరిగి దోమలు విపరీతంగా వ్యాప్తి చెందడంతో డివిజన్ లో దోమల సమస్య ఎక్కువైంది అని అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారంగా చెరువులోని గుర్రపు డెక్క మొత్తాన్ని తొలగించి చెరువుని శుభ్రం చేసే విషయమై శేరిలింగంపల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, ఉమామహేశ్వరరావు, కృష్ణారావు, రాజేష్, పోశెట్టిగౌడ్, శ్రీనివాసరావు, ప్రసాదరావు, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



**కూకట్ పల్లి జనవరి 21 వెలుతురు:**
అధికారులు సమన్వయంతో పనిచేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం తన నూతన క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపద్యంలో ప్రధానంగా గతంలో ప్రారంభించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే నూతన పనులకు సంబంధించి ఇటీవలే ఎండిని కలిసి తెలపడం జరిగిందని దీనికి సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పైప్ లైన్లకు సంబంధించి జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయ పరుచుకుంటూ పనులు పూర్తి చేయాలని ఎక్కడా కూడా ప్రజలకి ఇబ్బందులు కలగకుండా వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం ప్రభాకర్, మెగా ఇంజనీరింగ్ నుండి అజయ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలకు నిధులు కేటాయించాలి

- మల్కాజ్ గిరి ఎంపీ ఈటల ను కలిసిన కార్పొరేటర్, కాలనీ వాసులు



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 21:**
ఎల్ బి నగర్ నియోజక వర్గం హయత్ నగర్ డివిజన్ అభివృద్ధిపై మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ కు మంగళవారం నాడు వినతి పత్రం ను హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు,హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల కాలక్ర మేన రోజు రోజుకు అనేకమైన నూతన కాలనీలు ఏర్పడుతుండడంతో వాటికి మౌలిక పరిస్థితుల కొరత చాలా ఉందని వాటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కాలనీవాసులతో కలసి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను వారి నివాసంలో కలిసి డివిజన్ అభివృద్ధికీ నిధులు కేటాయించాలని వినతి పత్రం ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ పరిధిలోని నాయకులు పాల్గొన్నారు,

## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్.





**ఉప్పల్ వెలుతురు జనవరి 21:**
నా మీద నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ నేమ్ జీ ప్రేమి జి, రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జి చంద్రయ్య గారు, సౌత్ చైర్మన్ సయ్యద్ ఖాజీం అలీ హాశిమి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ మాజీ అధ్యక్షులు అగిరప్ప, ఆఫ్రిన్, మొహమ్మీత్, రాజేందర్ రెడ్డి, రామ్ గోపగోని ఎస్సీ ఎస్సీ టీం సైబరాబాద్ సర్దార్ సర్వాయి పాపన్న సేన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కన్న కిషోర్ గౌడ్, యాదగిరి.

## రంగారెడ్డి జిల్లా కోర్టు లో అడిషనల్ పి పి ఖాళీలను భర్తీ చేయాలి : బొడ్డు భిక్షపతి గౌడ్

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన వినతి పత్రాన్ని అందించిన టీపీసీసీ సెల్



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, జనవరి 21:**
రంగారెడ్డి జిల్లా కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖాళీ లను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు రంగారెడ్డి జిల్లా టీపీసీసీ చైర్మన్, హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు, అలాగే రంగారెడ్డి జిల్లా కోర్టు లో గల అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖాళీ లను వెంటనే భర్తీ చేయాలనీ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి వారి పేషి లో వినతి పత్రంను అందించినట్లుగా బిక్షపతి గౌడ్ తెలిపారు. ఈ విషయం పై వివరాల సేకరణ చేయమని సంబంధిత సెక్షన్ అధికారికి మరియు కలెక్టర్ పేషి అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు,వెంటనే స్పందించి వివరాలను సంబంధిత అధికారులు సేకరించినట్లుగా కోర్టుల వారీగా హొమ్ సెక్రటరీ మరియు డైరెక్టర్ అఫ్ ప్రాసెక్యూషన్ ల నుంచి వివరాలు సేకరించి త్వరలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖాళీ లను భర్తీ చేయుటకు రంగారెడ్డి జిల్లా జడ్జి పానల్ కాల్ ఫర్ కొరకు లేఖ వ్రాయడంజరుగుతుందని కలెక్టర్ తెలిపినట్లుగా బిక్షపతి గౌడ్ తెలిపారు,ఈ కార్యక్రమం లో టీపీసీసీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ తో పాటు జిల్లా వైస్ చైర్మన్ కుచన జయరాజ్ ,జిల్లా కన్వీనర్ గొరిగే పవన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## ఉత్తర తెలంగాణ పట్టా భద్రుల టికెట్ కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలసిన అమిగోస్ విద్యా సంస్థల చైర్మన్ ముస్కు రమణా రెడ్డి

- పరిశీలిస్తామని హామీ ఇచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధన్యవాదాలు తెలిపిన రమణా రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 21:**
రానున్న పట్టా భద్రుల ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని కోరుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ కలసి విజ్ఞప్తి చేశారు అమిగోస్ విద్యాసంస్థల చైర్మన్ మస్కు రమణా రెడ్డి. తెలంగాణ లో జరగబోయే పట్టా భద్రుల నియోజక వర్గం నుండి తనకు కాంగ్రెస్ తరుపున అవకాశం కల్పించాలని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం తో పాటు నిరుద్యోగ అంశాల పై పని చేశాననీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ముస్కు రమణా రెడ్డి తెలిపారు . తెలంగాణ లో తొలి సారిగా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఐ ఏ ఎస్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి ఎంతో మందికి , గ్రూప్ 1, గ్రూప్ 2 లో నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు.

అంతే కాకుండా కరీంనగర్ – నిజామాబాద్ –ఆదిలాబాద్ –మెదక్ జిల్లా ల నుండి పట్టా భద్రుల సమస్యలప్ పై గత కొంతకాలంగా పని చేసుకుంటూ వస్తున్నానని, తాను ముందు నుంచి కాంగ్రెస్ అభిమాని గా ఉన్న తాను ఉత్తర తెలంగాణ పట్టా భద్రుల నియోజక వర్గం నుండి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రికి ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీ పరంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, అప్పటి వరకు క్షేత్ర స్థాయిలో పని చేసుకోవాలని సూచించారు. అయితే పార్టీ అగ్ర నాయకత్వం తో పాటు మంత్రులు, ప్రజా ప్రతినిధులు నుంచి తన అభ్యర్థిత్వం పట్ల పాటు సానుకూలత వ్యక్తం చేస్తున్నారని మస్కు రమణా రెడ్డి .



## ముగ్గుల పోటీ కార్యక్రమాలలో భాగంగా విజేతలకు పురస్కారాలు అందించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్





**హైదరాబాద్ వెలుతురు జనవరి 21:**
మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించబడ్డ ముగ్గుల పోటీ కార్యక్రమాలలో భాగంగా విజేతలను గుర్తించి హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి గారి చేతుల మీదగా వారికి పురస్కారాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున.

## సర్పంచ్ ఎన్నికల ఎత్తుగడలో భాగమే గ్రామసభలు

- బత్తుల విద్యాసాగర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి.




**వెలుతురు న్యూస్ నూతనకల్ జనవరి 22**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయకపోగా ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్రమైన వ్యతిరేకతను నేడు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ గ్రామసభల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడం కోసం నేడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం వెనక ఆంతర్యాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని ప్రజాపాలన పేరుతోటి నేడు రేషన్ కార్డులు, రైతు భరోసా,ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో లబ్ధిదారుల్ని మోసం చేస్తు రాజకీయంగా అనర్హులను ఎంపిక చేసుకుని నిజమైన లబ్దారుల్ని మోసం చేస్తున్నారని ఆత్మీయ భరోసా పేరుతో ఇష్టం వచ్చిన వారి పేర్లను జాబితాలో చేర్చి అసలైన వారిని పక్కన పెట్టారన్నారు.గతంలో రేషన్ కార్డుల కోసం మీ సేవల ద్వారా ప్రజా పాలల్లో దరఖాస్తుల ద్వారా అప్లై చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు అందే విధంగా చూడాలని, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఆత్మీయ భరోసాలో భాగంగా భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించాలని, రైతు భరోసా పథకం కింద సేద్యంగానీ భూములను గుర్తించకుండా సేద్యం చేస్తున్న భూములను, సేద్యంగానీ భూములుగా గుర్తిస్తున్నారని దీనివల్ల ఎకరం లోపు, అర ఎకరంలోపు రైతులు అనర్హులుగా మిగులుతున్నారని ఇందులో అధికారులు రాజకీయ జోక్యం నివారించాలని తప్పుడు నివేదికలతో రైతులను ఆగం చేస్తే ఊరుకోమని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే సంవత్సరం గడుస్తున్న ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిన విధానాన్ని సరిదిద్దుకొని వెంటనే మేనిఫెస్టోలో పేర్కొన్నటువంటి 420 హామీలను అమలులో ప్రజలందరికి అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల్ని అదే విధంగా చూడాలని అన్నారు. లేనియెడల ప్రజలందరిని ఐక్యం చేసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని వెంటనే గ్రామ సభల ద్వారా నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేసి అనర్హులను తొలగించాలని రాజకీయ జోక్యం లేకుండా అందరికీ అన్ని రకాల పథకాలను అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి కి నిధులను మంజూరు చేయాలి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి
- జలమండలి ఎం డి ని కలిసిన కార్పొరేటర్



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 21:**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ మరియు మంచి నిట్టి పైప్ లైన్ నిర్మించేందుకు సరిపడా నిధులు కేటాయించాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని వారి కార్యాలయంలో మంగళ వారం కలిసి వినతి పత్రం సమర్పించారు, కార్పొరేటర్ వినతికి స్పందించిన జలమండలి ఎం డి అశోక్ రెడ్డి నిధుల కేటాయింపు పై చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## చిలుకూరు ఆలయంలో ప్రియాంక

**హైదరాబాద్,జనవరి 21( వెలుతురు):**
ప్రముఖ నటి ప్రియాంకా చోప్రా హైదరాబాద్ నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. బాలాజీ ఆశీస్సులతో కొత్త ప్రయాణం మొదలు పెడుతున్నట్లు తెలిపారు. లాస్ ఏంజెలెస్ నుంచి ఆమె కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ వచ్చిన సంగతి తెలిసిందే. మహేశ్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కించనున్న ఎస్ఎస్ఎంబీ29 (వర్కింగ్ టైటిల్)లో ప్రియాంక హీరోయిన్‌గా ఎంపికయ్యారంటూ ఇటీవల వార్తలొచ్చాయి. ఆ ప్రాజెక్టు కోసమే ఆమె హైదరాబాద్ వచ్చారంటూ నెట్టింట చర్చ జరిగింది. ఆ సినిమాని ఉద్దేశించే కొత్త ప్రయాణమని చెప్పినట్టు పలువురు సినీ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

# అభివృద్ధి లో అందరూ భాగస్వామ్యులు కావాలి

- అందరూ కలిసిమెలిసి జీవించడం సూర్యాపేట సంస్కృతి
- సూర్యాపేట పోరాటాల పురిటిగడ్డ ఇక్కడ వ్యాపారులు ఉద్యమాలలో పాల్గొని తిరుగుబాటు చేసిన చరిత్ర ఉంది

**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 22**

అభివృద్ధి లో అందరూ భాగస్వామ్యులు కావాలని, సూర్యాపేట పట్టణంలో శాంతియుత వాతావరణంలో ఇప్పటి మాదిరిగానే ప్రజలు మున్ముందు కూడ అందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని పదవి కాలం ముగింపు సందర్భంగా కౌన్సిలర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీకి పెద్దఎత్తున నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. సూర్యాపేట పోరాటాల గడ్డ అని, ఇక్కడ వ్యాపారులు కూడ పోరాటాలలో పాల్గొన్న చరిత్ర వుందని, ఆ చైతన్యంతోనే దళిత మహిళను మున్సిపల్ చైర్మన్ గా నియమించామని అన్నారు. గతంలో సద్దల చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేసుకున్నామని, పుల్లారెడ్డి చెరువు వద్ద పనులు పూర్తి కాలేదని, అలాగే నల్లచెరువు వద్ద కూడ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేయడానికి సూర్యాపేట ఎమ్మెల్యే గా తనవంతు కృషి చేస్తానని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్మికులు, సిబ్బంది మెరుగైన పనితీరుతోనే మున్సిపాలిటీ కి జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించి, పట్టణ అభివృద్ధి లో శాంతి భద్రతలను కాపాడడంలో సమన్వయంతో కలిసిమెలిసి పనిచేయాలని అన్నారు. వాడివేడిగా మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం. పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ లు ప్రశ్నించారు. బస్తీలలో నీటి సరఫరా ను మెరుగు పరచాలని, పేదలు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్ లు కమీషనర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని, అనేక మార్లు కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్ లు, కౌన్సిలర్ లతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.



## దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 21**

పట్టణ కేంద్రానికి చెందిన లవణం జనార్దన్ దశదినకర్మలో పాల్గొని జనార్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్. మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్. గొరిగే నరసింహ ,పున్న వెంకటేశం, ఎండి ఆమీర్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిర్యాల మల్లేశం, లవణం రాము, బొడ్డు అల్లయ్య, ఎండి ఆజాజ్, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్, రెడ్డి ఎండి మోసబ్ బాసాని రాజు మేడి రాజు, కర్రె శీను, ఎండి అంజాద్, భగవంతు శ్రీనివాస్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నల్గొండ జిల్లా DM & HO డాక్టర్. పుట్ల శ్రీనివాస్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన అశోక్ ఉక్కుల



**నల్లగొండ వెలుతురు జనవరి 21:**

మంగళవారం రోజున తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా MP, PMP ల సమస్యల పరిష్కారం కోసం నల్గొండ జిల్లా DM & HO డాక్టర్.పుట్ల శ్రీనివాస్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక (RMP & PMPs) నల్గొండ జిల్లా కార్యదర్శి నారపాక ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ ఎంఐఎం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 21 :**

నారాయణఖేడ్ ఎంఐఎ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్‌చార్జ్, కర్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌కు పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నానల్ నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ నాయకులు చంద్ పాషా, మొహమ్మద్ మజ్హర్, షేక్ ఆంజాద్, సల్మాన్ పటేల్, ఇస్మాయిల్, అహద్ పటేల్ ఎంఐఎ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందరికీ అందాలి



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 21:**

రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న గ్రామసభలలో గ్రామాలలో ఉన్నటువంటి నిరుపేదలు అర్హులైనటువంటి అందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.గ్రామ సభలో పాల్గొన్న అధికారులు ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా చెప్పాలి. గ్రామాలలో ప్రజలు ఇంకా గందరగోళానికి గురవుతున్నారని నాకు ఇల్లు రాలేదని రేషన్ కార్డు రాలేదని ఇల్లు లేకున్నా ఇల్లు వస్తదేమో అని ఆశతో ఉన్నారు. అధికారులు చదివే పేర్లలో నా పేరు రాలేదని చిమిరాల్లో జరిగే గ్రామసభలో అర్హులైన పేదలు ప్రజలు ఆందోళనకు గురైనారు. అందుకని ప్రతి గ్రామంలో రేషన్ కార్డుల , రైతు భరోసా, ఇందిరమ్మండ్ల విషయంల్లో స్పష్టమైన సమాచారాన్ని అధికారులు ఇవ్వాలి.దీనిని పక్షపాతం లేకుండా ప్రతి గ్రామంలో అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు వృద్ధాప్య, వికలాంగులు,వితంతు పెన్షన్స్ రానివారు చాలా మంది ఉన్నారు. వారికి వెంటనే మంజూర చేయాలి.అలాగే కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డు కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని పెట్టుకున్న వారందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెపల్లి లలిత, మండల కమిటీ సభ్యులు సూర్వి కృష్ణమూర్తి, గ్రామ కార్యదర్శి ధవళ జంగయ్య, సుర్కంటి మహేందర్ రెడ్డి, ఆరుట్ల రాజు, మనలోజు విశ్వనాథం, ఆరుట్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు జేపల్లి గ్రామంలో గ్రామసభ

**వెలుతురు, చారకొండ 21,జనవరి :**

మండల పరిధిలోని జేపల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం 2గంటలకు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు జేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి జి.మల్లేష్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా పథకాల అమ లు చేయుటకు లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేస్తారని తెలిపా రు. ఇప్పటి వరకు రేషన్ కార్డు, ఇందిర మ్మ ఇల్లు మంజూరు కానీ వారు గ్రామసభల్లో మళ్లీ దరఖా స్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రితీష్, ఎంపీడీవో ఇసాక్ హుసేన్, మండల తహశీల్దార్ సునీత, ఎంపీ ఓ వెంకటేష్, పిఆర్ ఏఈ దివ్య, సీ నియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్, ఏ పీఓ లక్ష్మయ్య, ఏఇఓ సుష్మా తది తరులు హాజరవనున్నట్లు తెలిపా రు. గ్రామసభకు గ్రామ పంచాయతి పరిధిలోని ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని గ్రామసభ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# ఏఐటీయూసీలో చేరిన అంగన్వాడీ టీచర్లు

- వారి సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తాం
- ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 21 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఈరోజు ఏఐటీయూసీ లో అంగన్వాడీ టీచర్లు చేరడం జరిగింది అంగన్వాడీ టీచర్ల సమస్యల ఏఐటియుసి పోరాటం సిద్ధంగా ఉందన్నారు ఏఐటీయూసీలో చేరడాన్ని ఏఐటీయూసీ నాయకత్వం సాగ తీస్తుందన్నారు చేరికలో అంగన్వాడి టీచర్లు నిర్మల విద్యావతి రేఖ సంగీత పుణ్యవతి బసమ్మ సమాధానం గంగుబాయి దత్తమ్మ లలితా బాయ్ మూడు సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# సోమనబోయిన అశోక్ యాదవ్ మృతి బాధాకరం

- ఉప్పల లింగస్వామి

- మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, గుత్త ప్రేమ్చందర్ రెడ్డి లు



**వెలుతురు, సంస్థాన్ నారాయణపూర్, జనవరి 21:**

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సోమన బోయిన సోమనబోయిన అశోక్ గతవారం హయత్ నగర్ లో జరిగిన యాక్సిడెంట్ అయి హాస్పిటల్లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి తదితరులు ఉన్నారు అనంతరం మృతి చెందిన అశోక్ కుటుంబానికి 5000 రూపాయలఆర్థిక సహాయంను కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామిఅందించారు, ఈ కార్యక్రమంలో నారాయణ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు రత్తి పెల్లి యాదయ్య, గుత్తా రవీందర్ రెడ్డి, అందే నరేష్ యాదవ్, రసమల్ల నగేష్, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ ఒలింపిక్స్ క్రీడలు



**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 22**

చివ్వెంల దురాజ్పల్లి సమీపంలోని శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను గురుకుల్ ఒలింపిక్స్ క్రీడలు ముఖ్య అతిథులు నల్లగొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు వీరయ్య , పిడి గడ్డం వెంకటేశ్వర్లు మరియు పాఠశాల ప్రిన్సిపల్ %జ။%. శ్రీనివాస్ ఆనంద్ గారు డైరెక్టర్ హార్దిక్ గార్ల చేతుల మీదుగా ఒలింపిక్ క్రీడాజ్యోతిని వెలిగించి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మరియు పాఠశాల ప్రిన్సిపల్ గార్లు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని, ఆటలు విద్యార్థులలో మానసిక శారీరక ఎదుగుదలకు దోహదపడతాయని తెలియజేయడం జరిగింది.ఈ ఒలింపిక్స్ క్రీడోత్సవాల్లో సూర్యాపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల 400 విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం జరిగింది.

## ఇస్కిల్లా గ్రామంలో గ్రామ సభ కార్యక్రమం




**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 21**

ఇస్కిల గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలలో భాగంగా గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి బి.యాకూబ్ నాయక్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఇట్టి గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేయబోయే 1.రైతు భరోసా2.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3.రేషన్ కార్డుల జారీ 4.ఇందిరమ్మ ఇళ్లు పథకాలకు సంబంధించి వివరాలను గ్రామ సభలో వివరించడం జరిగింది.ఇట్టి గ్రామ సభకు సుమారుగా 250మంది గ్రామ ప్రజలు హాజరైనారు. ఇట్టి గ్రామ సభకు మండల ప్రత్యేకాధికారి రాఘవరెడ్డి . PACS చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి .మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి .పంచాయతీ కార్యదర్శి వేణు.ఏAEO వెంకన్న .గ్రామ స్థాయి ఉద్యోగులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఏడవ తరగతి విద్యార్థి అకస్మాత్తు మృతి

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 21 :**





నారాయణఖేడ్ పట్టణం ఇందిరా కాలనీ లో నివసిస్తున్నటువంటి, జయమ్మ కుమారుడు కొండవీటి నితిన్, అకస్మాత్తు మృతితో నారాయణఖేడ్ పట్టణం ఇందిర కాలోనిలో సోకసముద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు,అప్పుడే నిండు నూరేళ్లు నిండిపోయాయి అని తల్లి తండ్రి అన్న తమ్ముళ్లు అక్క చెల్లెలు సోకసముద్రంలో మునిగిపోయారు. నితిన్ ఆటలో గాని చదువులో గాని ఎంతో చురుకుగా ఉండేవాడని వారు చెబుతున్నారు. నారాయణఖేడ్ బోధి స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న నితిన్ ఇప్పటివరకు ఎలాంటి జబ్బు కానీ ఎలాంటి ఇబ్బంది కానీ పడలేదు ఈరోజు ఉదయం 8 గంటలకు టీ బ్రెడ్ తాగి తర్వాత కొద్దిసేపు బాగానే ఉండి శ్వాస ఆడటం లేదని బాధపడుతూ ఉంటే కుటుంబ సభ్యులు అప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి, నితిన్ ప్రాణాలు కోల్పోయాడు. తల్లి,జయమ్మ, ఐదు మంది పిల్లలు, తండ్రి పిల్లలు చిన్నప్పుడే పోయాడు, కూలినాలు చేసి పిల్లల్ని పోషించుకుని ఇప్పటివరకు చదివిస్తూ పిల్లలు చూస్తూ జీవనం గడిపిస్తుంది, ఒకసారి గా, కుమారుడు నితిన్ లేడు అనేసరికి తల్లి కుప్పకూలి పడిపోయింది. జయమ్మకు ఐదు మంది సంతానం, పెద్ద కూతురు ప్రియాంక, సాయి కిరణ్, నందీప్, ఇందు, నితిన్, పిల్లలు చూస్తూ కూలినాలు చేస్తూ పిల్లలు పోషించుకుంటూ నారాయణఖేడ్ పట్టణంలో ఇందిరా కాలనీలో ఒక రేకుల షెడ్డులో జీవనం సాగిస్తున్న జయమ్మకు నితిన్ లేడు అనేసరికి ఆమె తట్టుకోలేకపోయింది. చిన్న వయసులో అప్పుడే నూరేళ్లు నిండిపోయాయ అని కుటుంబ సభ్యులు కాలనీవాసులు కన్నీరు మునీరు అయ్యారు. వీరు ఉండడానికి గూడు లేదు, పండించుకోవడానికి పొలాలు లేవు, ఇలాంటి వారిని గుర్తించి నాయకులు ప్రభుత్వాల నుండి సాయం అందించి వీరిని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ




**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 21 :**

నారాయణఖేడ్ జెడ్పీజీహెచ్ఎస్ ఉర్దూ మీడియం స్కూల్లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఉర్దూ మీడియం 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం మోడల్ టెస్ట్ పేపర్లును ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్‌చార్జ్, కర్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహిద్ పటేల్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎం. యాదవ రెడ్డి, ఉపాధ్యాయులు హన్మయ్య ఎస్.ఏ., మనన్, మొహమ్మద్ పాషా మియా, ఫహీమ్, అస్రా మొహమ్మది, సమ్రీన్ బేగం, అర్షియా నౌషీన్ మరియు ఎంఐఎం నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖేడ్ మైనారిటీ బాలుర పాఠశాల & కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 21 :**

నారాయణఖేడ్ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ యం.ఏ.ఖాదర్ ప్రకారం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో మైనారిటీ-60సీట్లు,నాన్ మైనారిటీ-20, మరియు 6,7,8 తరగతిలో మైనారిటీ సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఇంటర్ ఫస్ట్‌యియర్ కొరకు బాలుర రెసిడెన్షియల్ లో ఎం.ఈ.సి( ఎం ఈ సి), సి.ఈ.సి( సి ఈ సి) గ్రూపులు ఉన్నాయన్నారు. ఫస్ట్ ఇయర్ లో మొత్తం-40 సీట్లు దాంట్లో 30-మైనారిటీ, 10-నాన్ మైనారిటీ సీట్లకు అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు చెప్పారు. దరఖాస్తులు ఈ రోజు నుంచి వ్యక్తిగత0గా స్కూల్ కు వచ్చి లేదా ఆన్లైన్ లో మైనారిటీ వెబ్ సైట్ లో అప్లై చేసుకోవచ్చున్నారు.



కావాల్సిన పత్రాలు :

1.ఆధార్ నకలు
2.రెండు ఫోటోలు
నాన్ మైనారిటీ కి
3.ఇన్కం-కాస్ట్-లోకల్
4.ఫోన్ నెంబర్.

మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ బాలుర పాఠశాల: 7995057963, 9000082135,8978559870, లో సంప్రదించాలని కోరారు.

# ప్రజా పాలనలోదరఖాస్తులు స్వీకరణ

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 21 :**



నారాయణఖేడ్ పట్టణంలోని రెండో వార్డ్ మంగల్పేట్ లో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించారు. దీంట్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మరియు కొత్త రేషన్ కార్డులు చేయితో పథకం రైతు భరోసా తదితర పథకాలు అమలు కొరకు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. కొత్తగా రేషన్ కార్డు దరఖాస్తులు 42 దరఖాస్తులు వచ్చాయి రేషన్ కార్డు యాడ్ కొరకు 16 దరఖాస్తులు వచ్చాయి ఇందిరమ్మ ఇళ్ల కొరకు 16 దరఖాస్తులు వచ్చాయి. అని అన్నారు. ఈ ప్రజా పాలన దరఖాస్తులకు మొట్టమొదటిగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ మాజీ ఎంపిటిసి పండర్ రెడ్డి, ప్రజా పాలన సుప్రవైజర్ ఈశ్వర్, స్వాతి, కృష్ణ, నయుం, తిరుపతి ఇన్చార్జులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామసభలలో నాలుగు పథకాల లబ్ధిదారుల జాబితా ప్రకటన

- **ఇందిరమ్మ భరోసా పథకంలో అసలైన లబ్ధిదారులకు మొండి చెయ్యి**
- **పాత దరఖాస్తుదారులకి రేషన్ కార్డులు**
- **పూరి గుడిసెలు ఉన్నా ఇందిరమ్మ ఇల్లు సున్నా - బి ఆర్ ఎస్ నాయకుల మండిపాటు**
- **అర్హులైన పేదలకు లబ్ధి చేకూరేలా చూస్తాం - కాంగ్రెస్ నాయకులు**
- **నిబంధనలకు లోబడే రేషన్ కార్డులు - ఎంపీడీవో**

**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 21:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన రైతుబంధు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు మంజూరీకి మండల వ్యాప్తంగా కోనాపూర్, తుక్కాపూర్, వసూరం తండా, సీతారాం తండా, వెంకటాపూర్ పంచాయతీలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. నూతన దరఖాస్తులను స్వీకరించారు.

**ఇందిరమ్మ భరోసా పథకంలో అసలైన లబ్ధిదారులకు మొండి చెయ్యి**



కోనాపూర్ లో గ్రామసభ సమావేశంలో మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ యువత విభాగం అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు

కోనాపూర్, తుక్కాపూర్ గ్రామాలలో బి ఆర్ ఎస్ యువత విభాగం అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు, రంగంపేట పిఏసిఎస్ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, దొడ్ల ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ సభలలో అధికారులు ప్రకటించిన జాబితాలో అసలైన అర్హులకు లబ్ధి చేకూరలేదని విమర్శించారు. ఇందిరమ్మ భరోసా కింద ఇచ్చే 12 వేల రూపాయలకు 2023- 24 సంవత్సరాల లో ఉపాధి హామీ పథకంలో కనీసం 20 పని దినాలకు హాజరైన వారిని ఎంపిక చేయడం వల్ల చాలామంది నిరుపేదలకు అన్యాయం జరిగిందన్నారు. కొంతమంది నిరుపేదలు ఊరిలో గుంట భూమి లేక, చేయటానికి పని దొరకక, ఉపాధి హామీ పథకంలో వచ్చే డబ్బులతో కుటుంబం గడవక ఊరు విడిచి వలస వెళ్లారన్నారు. అటువంటివారు జాబ్ కార్డు ఉండి, గతంలో ఉపాధి హామీ పథకంలో పని చేసిన వారే అయినప్పటికీ ఇందిరమ్మ భరోసా పథకంలో వారికి మొండి చెయ్యి ఎదురైందన్నారు. జాబ్ కార్డు పొందిన నాటినుండి చేసిన పని దినాలను పరిగణలోకి తీసుకుంటే వారికి లబ్ధి చేకూరేదని అభిప్రాయపడ్డారు.

**పాత దరఖాస్తుదారులకే రేషన్ కార్డులు**

అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల దరఖాస్తుదారులకు సైతం నిరాశే ఎదురైందన్నారు. కేవలం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న పాత దరఖాస్తుదారులకే కొత్త రేషన్ కార్డులు వచ్చాయన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు అందలేదన్నారు.

పూరి గుడిసెలు ఉన్నా ఇందిరమ్మ ఇల్లు సున్నా పూరి గుడిసెలు ఉన్న వారికి సైతం ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షలా మారిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాను సరిచూసుకొని మిగతా వారికి కూడా పథకాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**అర్హులైన పేదలకు లబ్ధి చేకూరేలా చూస్తాం**

తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలం మాట్లాడుతూ తుక్కాపూర్ గ్రామంలో అర్హులైన కొందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రాలేదని వారందరికీ లబ్ధి చేకూరేలా కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేస్తామన్నారు.

**నిబంధనలకు లోబడే రేషన్ కార్డులు**

ఎంపీడీవో కృష్ణవేణి మాట్లాడుతూ 3.5 ఎకరాల తరి, 7.5 ఎకరాల మాగాని, 1.5 లక్షలకు లోబడిన ఆదాయదారులదారులనే రేషన్ కార్డులకు అర్హులుగా గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



తుక్కాపూర్ గ్రామసభ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణవేణి



గ్రామసభ సమావేశంలో మాట్లాడుతున్న తుక్కాపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం

# విద్యార్థులకు ఆపార్ ఐడి తప్పనిసరి

- **కేజీ నుంచి పీజీ వరకు వన్ నేషన్ వన్ స్టూడెంట్ కార్డు**
- **ఎంఈఓ సత్యనారాయణ**

**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 21:**

విద్యార్థులకు అఫర్ ఐడి తప్పనిసరి అని, కేజీ నుండి పీజీ వరకు వన్ నేషన్ వన్ స్టూడెంట్ కార్డును ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంఈఓ సత్యనారాయణ అన్నారు.

మండల పరిధిలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు APAAR జనరేషన్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్ ఉపాధ్యాయులకు అఫర్ జనరేషన్ విధానాన్ని వివరించారు. అనంతరం ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 5110 విద్యార్థులకు గాను 1337 మందికి ఆఫార్ ఐడి జనరేట్ చేశామని, త్వరలో మిగతా వారికి ఆఫార్ పూర్తి చేస్తామన్నారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు సహకరించాలని, ఆధార్ కార్డులో విద్యార్థుల వివరాలు తప్పుగా ఉంటే ఆధార్ సెంటర్లో సవరించుకోవాలని సూచించారు. ప్రస్తుతం విద్య శాఖ తరపున ఆధార్ సెంటర్ ని చిన్న ఘనపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నామని, ఈ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

APAAR అనేది ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీని సూచిస్తుందన్నారు. ఇది భారతదేశంలోని విద్యార్థులందరి కోసం రూపొందించబడిన ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ అన్నారు. 2020 కొత్త జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన 'వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడి' కార్యక్రమన్నారు.




ఇది విద్యార్థులకు జీవితకాల గుర్తింపు వ్యవస్థ అని, ఇది ప్రీ-ప్రైమరీ విద్య నుండి ఉన్నత చదువుల వరకు అకడమిక్ పురోగతిని ట్రాకింగ్ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి విద్యా క్రెడిట్‌లు మరియు సర్టిఫికెట్‌లను సురక్షితంగా నిల్వ చేసే డిజిటల్ రిపోజిటరీ అయిన అకడమిక్ బ్యాంక్ క్రెడిట్ (ABC)కి అనుసంధానించబడిన ప్రత్యేకమైన APAAR IDని అందుకుంటారు.

APAAR ID - స్కోర్ కార్డ్, మార్క్‌షీట్‌లు, గ్రేడ్‌షీట్, డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్‌లు & సహ-పాఠ్యాంశ సాఫల్యాలతో సహా విద్యార్థులు వారి అన్ని విద్యాపరమైన క్రెడిట్‌లను డిజిటల్‌గా నిల్వ చేయడానికి, నిర్వహించడానికి మరియు యాక్సెస్ చేయడానికి ప్రత్యేకమైన 12-అంకెల కోడ్ సహాయం చేస్తుందన్నారు. ఈ ID విద్య పర్యావరణ వ్యవస్థలో విద్యార్థికి శాశ్వత డిజిటల్ గుర్తింపుగా పనిచేస్తుందని, భౌతిక రికార్డులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందన్నారు.

ఆఫార్ ముఖ్య లక్షణాలు - కార్యాచరణ

ప్రతి విద్యార్థికి ప్రత్యేక ID: ప్రతి విద్యార్థి ఎడ్యుకేషనల్ క్రెడిట్‌లు మరియు సర్టిఫికేట్‌లను నిల్వ చేయడానికి మరియు నిర్వహించడానికి ప్రత్యేకమైన APAAR IDని అందుకుంటారు.

అకడమిక్ క్రెడిట్ బదిలీ: విద్యార్థులు పాఠశాలలను బదిలీ చేసినప్పుడు, భౌతిక బదిలీ సర్టిఫికేట్లు లేదా డాక్యుమెంటేషన్ అవసరాన్ని తొలగిస్తూ APAARలో నిల్వ చేయబడిన డేటా సంస్థల మధ్య సజావుగా మారవచ్చు.


స్వచ్ఛంద ఆధార్ అనుసంధానం: విద్యార్థులు తమ సమాచారాన్ని ఆధార్‌ని ఉపయోగించి ధృవీకరించడానికి ఎంచుకోవచ్చు, ఇది కేవలం ప్రమాణీకరణ కోసం మాత్రమే ఉపయోగించబడుతుంది. మైనర్‌ల కోసం, ఆధార్ ఆధారిత ధృవీకరణ కోసం తల్లిదండ్రుల సమ్మతి అవసరం. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు రాని వారు మళ్ళీ దరఖాస్తులో చేసుకొండి

**- సంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తానీ పటేల్**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**

రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని సంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తానీ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కొద్దీ రోజుల వ్యవధిలోనే 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసి, ప్రజాపాలన పేరుతో దరఖాస్తు తీసుకొని రేషన్ కార్డులు జారీ



చేస్తున్నారని వారాన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డుల ఎంపిక జరిగిందని, రేషన్ కార్డు రాని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి నేరుగా అధికారులు వచ్చి పరిశీలిస్తారని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు జారీ చేస్తామని అన్నారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు సమర్పించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యాసాగర్, ప్రశాంత్, రాజు, జగన్నాథ్ పటేల్, ఎన్ లక్ష్మయ్య, స్వామిదాస్, పెంటప్ప, సుందరయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు అధికారులతో జహీరాబాద్ పోలీస్ అధికారుల సమీక్షా సమావేశం




**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
ఇటీవల గత కొన్ని రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా కేంద్రంలో పట్టపగలే ఎటిఎం కేంద్రం వద్ద జరిగిన దోపిడీ, హైదరాబాద్ లోని అఫ్జల్ గంజ్ లో ఓ ప్రయివేట్ ట్రావెల్స్ కార్యాలయం వద్ద జరిగిన దోపిడీ దొంగల కాల్పుల సంఘటనల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సబ్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, టౌన్ సిఐ శివలింగం ఆద్వర్యంలో జహీరాబాద్ పట్టణ, సర్కిల్ పరిదిలోగల బ్యాంక్ అధికారులు, ఏటీఎంలో నగదు నింపే ఏజెన్సీ వారితో మంగళవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా బ్యాంక్ అధికారులకు, ఏటీఎం అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు కార్యాలయాలు సహా ఏటీఎం కేంద్రాలు, బ్యాంకుల్లో నగదు జమ చేసే వాహనాల నిర్వహణ పై సంబంధిత అధికారులు భద్రతను పర్యవేక్షించుకోవాలని సూచించారు. బ్యాంకుల వద్ద, ఏటీఎం ల వద్ద తీసుకోవల్సిన సెక్యూరిటీ మెలుకువలు, అలారం సిస్టమ్ అలెర్ట్నెస్ గూర్చి, సీసీ కెమెరాలు అమర్చడం, అనుమానిత వ్యక్తుల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వారికి క్లుప్తంగా వివరించి పాటించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. బ్యాంకులలో, ఏటీఎం ల వద్ద ఎవరైనా అనుమానితులు కనిపించినచో మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అదేవిదంగా ముందస్తుగా సమాచారం ఇస్తే ఏటీఎం లో డబ్బులు జమా చేసే వాహనానికి భద్రత కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ ఎస్ఐ ఎం. కాశీనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాద్ రావు, కోహీర్ ఎస్ఐ సతీష్ లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ పీఎఫ్ జమచేయని అధికారులు

- కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలి...
- కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..
- మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో కార్యాలయం ముట్టడించిన సిఐటీయూ..




**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
జహీరాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పీఎఫ్ చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడాన్ని నివసిస్తూ, వెంటనే పిఎఫ్ ను జమ చేయాలనీ పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని ఇందిరమ్మ పథకం లో భాగంగా కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ నెలల తరబడి పిఎఫ్ డబ్బులను చెల్లించకుండా గతంలో ఇచ్చిన హామీని సైతం కమిషనర్ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. తక్షణమే పిఎఫ్ డబ్బులు జమ చేయాలని, పెండింగ్లో ఉన్న జీతాలను ప్రభుత్వం విడుదల చేయాలని అన్నారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని, ఇందిరమ్మ పథకంలో భాగంగా అర్హులైన పేద కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు యశోదమ్మ సంజీవ్ పాండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో సీపీఐ సత్తా చాటుతుంది...

- సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు.



**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని సీపీఐ డివిజన్ కార్యాలయంలో మంగళవారం సీపీఐ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు మాట్లాడుతూరానున్న రోజులలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలో రాష్టంలో పేదలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. రేషన్ కార్డులకు దరఖాస్తు ఆన్ లైన్లో చేసుకోమని చెప్పడంతో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు కానీ ఒక్కరికి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆయన అన్నారు. డబుల్ బెడ్రూమ్ లు ఇస్తాం అని చెప్పి అన్హరులకు ఇచ్చారని, దానితో పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినా ఇంటింటి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వేలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు రేషన్ కార్డుల సర్వేలు చేస్తున్నారు కానీ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆన్ లైన్ లో రేషన్ కార్డులకు దరఖాస్తు లు చేసుకున్నవారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కొన్ని ఇండ్లకు సర్వే సరిగ్గా చేయలేదని ఆయన ఆరోపించారు. ఆత్మీయ భరోసా మండలంలోనే కాకుండా పట్టణంలో కూడా అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. దరఖాస్తుల గడువు 24 వ తేదీ కాకుండా 31 వ తేదీ వరకు పొడిగించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమములో కోహిర్ మండల కార్యదర్శ అశోక్, ఝరాసంగం మండల కార్యదర్శి మొయినోద్దీన్, మొగుడాం పల్లి మండల కార్యదర్శి వెంకట్, న్యాలకల్ మండల కార్యదర్శి యేసయ్య, జహీరాబాద్ మండల కార్యదర్శి అజారోద్దీన్, టౌన్ ప్రెసిడెంట్ తాజోద్దీన్, సుధాకర్, చిన్న, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# "బాల్య వివాహాల విముక్తి మా లక్ష్యం"

స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్)- నీతి ఆయోగ్-ఏవిఏ భాగస్వామ్యానికి మద్దతు ప్రకటిస్తూ, సంగారెడ్డి, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాలను బాల్య వివాహం నుండి విముక్తం చేయడానికి ప్రతిజ్ఞ

స్కోప్ సంస్థ, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ (ఏ వి ఏ) "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్"లో భాగస్వాములుగా ఉన్నాయ్, ఇది 416 జిల్లాల్లో 250కి పైగా ఎన్ జి ఓ లను కలిగి ఉన్న నెట్వర్క్.

నీతి ఆయోగ్, ఏ వి ఏ తో కలిసి 12 రాష్ట్రాల్లో 73 జిల్లాలలో పిల్లల విద్య, అభివృద్ధి, రక్షణపై దృష్టి సారించింది.

ప్రమాదంలో ఉన్న మరియు పాఠశాలలకు వెళ్లని పిల్లలను విద్య, నైపుణ్య అభివృద్ధి అవకాశాలతో కలిపి, ప్రమాదంలో ఉన్న కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయనున్నారు.

ఈ భాగస్వామ్యం ద్వారా పిల్లల రక్షణ కమిటీలను బలోపేతం చేయడం, అంగన్వాడీ కార్యకర్తలను శిక్షణ ఇవ్వడం, సముదాయాలను ప్రేరేపించడం.

**హైదరాబాద్ వెలుతురు జనవరి 21:**
స్కోప్, సంగారెడ్డి, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాలలో



గ్రామాలు అనే పథకాన్ని స్థాపించడానికి లక్ష్యంగా ఉంది ఇది జెస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్ ద్వారా అభివృద్ధి చేయబడిన ఒక ప్రాథమిక మోడల్, ఇది బాల్య వివాహం, అన్యాయాల నుండి విముక్తమైన సముదాయాలను ప్రోత్సహించడంపై కేంద్రీకరించబడింది. ఈ పథకం ప్రధానమంత్రి నరేంద్రమోడి 2018లో ప్రారంభించిన ఆశావంతమైన జిల్లాల కార్యక్రమం (ఏ డీ పీ)తో అనుసంధానంగా ఉంటుంది. స్కోప్ సంస్థ అధ్యక్షుడు డా. బండి సాయన్న మాట్లాడుతూ, "మేము భారత ప్రభుత్వ 'బాల్ వివాహ ముక్త భారత్' ప్రోగ్రామ్ తో సమన్వయంగా మా జిల్లాను బాల్య వివాహం నుండి విముక్తం చేయడంలో నిరంతరం కృషి చేస్తున్నాము. ఈ భాగస్వామ్యం మా ప్రయాణానికి పెద్ద ప్రోత్సాహం. మేము ఏ వి ఏ తో కలిసి ఈ జిల్లాను బాల్య వివాహం నుండి విముక్తం చేయడంలో కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. ఇంకా, మేము జిల్లాలో పిల్లల రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై కూడా పని చేస్తాము. కలిసి, మేము మా పిల్లలందరికీ అభ్యాసం, పెరుగుదలా ,విజయవంతమైన జీవితం జరపడానికి అవకాశాన్ని నిర్ధారిస్తాము. రెండు సంవత్సరాల ఒప్పంద పత్రం







పిల్లల హక్కులు, రక్షణ పై పని చేస్తోంది. దేశంలో పిల్లల రక్షణ వ్యవస్థకు ఒక పెద్ద ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి, నీతి ఆయోగ్, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ (ఏ వి ఏ) కలిసి అత్యంత ప్రమాదంలో ఉన్న ప్రాంతాల్లో పిల్లల రక్షణ, శక్తివంతం, విద్యపై దృష్టి సారించి, దేశంలో 15,000 గ్రామాలను 104 బ్లాక్లలో "బాల్య వివాహం నుండి విముక్తం" చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ భాగస్వామ్యానికి స్కోప్ సంస్థ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఏ వి ఏ, నీతి ఆయోగ్ మధ్య ఈ భాగస్వామ్యం వారికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని, వారు సంగారెడ్డి, జనగామ , యాదాద్రి భువనగిరి జిల్లాలను బాల ద్రోహం నుండి విముక్తం చేయడంలో అంగీకారంగా ఉన్నారని చెప్పారు. స్కోప్ , ఏ వి ఏ రెండు "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్" నెట్వర్క్లో భాగస్వాములుగా, ఇది దేశవ్యాప్తంగా 416 జిల్లాల్లో పిల్లల రక్షణ మరియు హక్కుల కోసం పని చేస్తున్న 250కి పైగా ఎన్ జి ఓ లతో పనిచేస్తుంది. ఒక ఒప్పంద పత్రం (ఎస్ ఓ ఐ) సంతకమయ్యే ద్వారా ఈ భాగస్వామ్యం 73 జిల్లాల్లోని ఆశావంతమైన బ్లాక్లపై దృష్టి సారించి, బాల్ సురక్షిత (ఎస్ ఓ ఐ) కింద, యుక్త వయస్సు అమ్మాయిలను శక్తివంతం చేయడానికి, భారతదేశంలోని కొన్ని అత్యంత అశ్రద్ధగా ఉన్న, ప్రమాదంలో ఉన్న ప్రాంతాలలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సమగ్ర వ్యూహం అమలు చేయబడుతుంది. వివాహం, ఉద్యమ రిజిస్ట్రర్లు పంచాయతీ స్థాయిలో అన్ని లక్ష్యంగా పెట్టుకున్న గ్రామాలలో స్థాపించబడతాయి, తద్వారా బాల్య వివాహం, బాలల అక్రమ రవాణాను గమనించి నివారించడంలో సహాయం చేయబడుతుంది. ప్రమాదంలో ఉన్న, పాఠశాలలకు వెళ్లని పిల్లలను విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలతో కలిపి, ప్రమాదంలో ఉన్న వ్యక్తులు, కుటుంబాలను ఇప్పటికే ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయబడతాయి. ఈ సందర్భంలో, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ (ఏ వి ఏ) యొక్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనంజయ్ టింగల్ మాట్లాడుతూ, "మేము ఈ రోజు సమాజంలో అత్యంత ప్రమాదంలో ఉన్న వర్గాలను శక్తివంతం చేయడంలో ఒక కీలక అడుగు ముందుకు వేసినందుకు గర్వపడుతున్నాం, కృతజ్ఞతతో ఉన్నాము. ఈ



భాగస్వామ్య ప్రయోగాలతో, 2025 నాటికి ఈ బ్లాక్లను బాల్య వివాహం నుండి విముక్తం చేయాలని, ఇతరులకు ఒక మార్గదర్శకాన్ని స్థాపించాలన్నది మా లక్ష్యం. ఈ భాగస్వామ్యం, ప్రతి బాలుడి సురక్షితత విద్య, గౌరవం రక్షణకు మేము కలిసికట్టుగా ఉన్న మన అనుబంధానికి ఒక నిరూపణ. బాలల రక్షణ నిజంగా సాధించబడింది అని నిర్ధారించడానికి, ప్రభుత్వ సంస్థలు, పౌర సమాజ సంస్థలు, సముదాయాలు ప్రతి స్థాయిలోజిల్లా, బ్లాక్/మండల , రాష్ట్ర స్థాయిలోకలిసి పనిచేయాలి" అని చెప్పారు. నీతి ఆయోగ్, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, ఇతర ముఖ్య భాగస్వాములతో కలిసి జిల్లా, బ్లాక్/మండల, గ్రామ స్థాయిలలో పనిచేస్తుంది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్ భాగస్వామి, అలాంటి కుటుంబాలను గుర్తించడంలో, జిల్లా పరిపాలన, ప్రభుత్వాలతో సహకరించడంలో, ప్రతి బాలుడు, ప్రమాదంలో ఉన్న కుటుంబం ప్రగతిని గమనించడానికి డేటాబేస్ను అభివృద్ధి చేయడంలో సహాయం చేస్తుంది.

## ప్రమాదవశాత్తు 50 ఎకరాల చెరకు పంట దగ్ధం..

- రైతులకు కోటి రూపాయల మేర నష్టం వాటిల్లిందని అంచనా...
- తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకొంటున్న రైతులు...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం ఇప్పేపల్లిలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి 50 ఎకరాల్లో చెరుకు పంట దగ్ధం అయ్యాయి. ఒక్క తోటలో మొదలైన మంటలు కార్చిచ్చుల వ్యాపిస్తూ భారీ ఎత్తున ఎగిసిపడడంతో ఇప్పేపల్లి, మొగుడంపల్లి శివారులోని సుమారు 50 ఎకరాలకు పైగా కోటకు వచ్చిన చెరుకు పంట కాలి బూడిదయింది. అగ్ని ప్రమాదంలో డ్రిప్పు, పైప్లైన్లు, తోటల మధ్య ఉన్న కూరగాయల పంటలు పూర్తిగా కాలిపోయాయి. కార్చిచ్చుల వ్యాపించిన మంటలతో రైతులకు కోటి రూపాయల మేర నష్టం వాటిల్లింది. జహీరాబాద్ నుంచి ఫైర్ ఇంజన్ చేరుకుని అదుపు చేసేందుకు ప్రయత్నించిన మంటలు అదుపులోకి రాలేదు. భారీగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బైక్ పై వెలుతున్న యువకుడ్ని ఢీ కొట్టిన లారీ

### అక్కడికక్కడే మృతి చెందిన యువకుడు, పరారీలో లారీ డ్రైవర్



**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 21**
బైక్ పై వెళ్తున్న యువకుడిని లారీ ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మరణించిన ఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని చిన్నగన్పూర్ తండాకు చెందిన పవన్ పోతంశెట్టిపల్లి చౌరస్తా నుండి తండా కు వస్తుండగా సంగారెడ్డి నుండి మెదక్ వైపు వెళ్తున్న ఓ లారీ ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ఘటనలో పవన్ అక్కడికక్కడే మృతి చెందగా, లారీ డ్రైవర్ లారీని వదిలేసి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతుని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అరుహులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలి

- అందరికి రైతు భరోసా, రేషన్ కార్డ్స్ ఇందిరమ్మ ఇళ్లులు ఇవ్వాలి...
- మల్గి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్వి మాజీ మండల అధ్యక్షుడు జట్గొండ మారుతి డిమాండ్...




**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆర్థిక సాయం కింద అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేయాలని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం మల్గి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్వి మాజీ మండల అధ్యక్షుడు జట్గొండ మారుతి అధికారులను కోరారు. మంగళవారం స్థానిక గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ ప్రభుత్వం ఆయా పథకాల కింద ఎంపిక చేసిన జాబితాలో అర్హులైన వారికి పథకాలు మంజూరు అయ్యేలా చూడాలన్నారు. ఆయా జాబితాలో అర్హులైన వారి పేర్లు లేవని, దరఖాస్తు స్వీకరించి వారికి కూడా మంజూరు చేసే చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## కాశ్మీర్ ఎదురు కాల్పుల్లో జవాన్ మృతి

- సంతాపం ప్రకటించిన సిఎం చంద్రబాబు

**అమరావతి,జనవరి 21( వెలుతురు):**
జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తిక్ మృతి చెందాడు. ఈ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ కార్తీక్ సంతాపం ప్రకటిస్తూ.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నానని చంద్రబాబు ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి కావడం బాధాకరమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

## జూరాల డ్యామ్ నుంచి నీరు లీకేజీ



**మహబూబ్‌నగర్,జనవరి21( వెలుతురు):**
ఓ వైపు కృష్ణా నదిలో నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోతున్నా పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్.. మరో వైపు ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడంతో వృధాగా కృష్ణమ్మ దిగువకు పోతున్నది. తెలంగాణలో కృష్ణా నదిపై ఉన్న తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల డ్యామ్ నుంచి నీరు లీక్ అవుతున్నది. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించకపోవడంతో తుప్పు పట్టి, రబ్బర్‌లు ఊడిపోయాయి. దీంతో మొత్తం 12 క్రస్ట్ గేట్ల నుంచి నీరు దిగువకు పోతున్నది. ఇందులో 8 గేట్ల రోప్ దెబ్బతిన్నది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో జూరాల ప్రాజెక్టు భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూరాల ప్రాజెక్టును 1995లో ప్రారంభించారు. 9.68 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించారు. ఇటీవల కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు జలాశయం నిండు కుండలా ఉంది. అయితే పాలకుల నిర్లక్ష్యం ప్రాజెక్టును వెంటాడుతున్నది. క్రస్ట్ గేట్లకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో తుప్పుపట్టి గేట్లకు అమర్చిన రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో ఆ ప్రాతంలో నీరు లీకవుతుండటంతో క్రమంగా ప్రాజెక్టు ఖాళీ అతువున్నది. వేసవి నాటికి పరిస్థితి ఇలాగే కొనసాగితే జూరాలపై ఆధారపడిన ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నది.

## జూబ్లీహిల్స్‌లో ప్రొటోకాల్ వివాదం

- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు




**హైదరాబాద్,జనవరి21( వెలుతురు):**
నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రొటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫోటోలతో ఫ్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రొటోకాల్ రగడ చోటు చేసుకుంది. కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి, సిటీ ఇన్‌చార్జ్ మినిస్టర్ ఫోటోలను లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎక్కడా కూడా ప్రొటోకాల్ పాటించడం లేదని, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ఇంగితజ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో 500లకు పైగా చెక్‌లు ఉన్నాయని.. వాటిని పంపిణీ చేయకుండా.. కావాలనే కాలయాపన చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మండిపడ్డారు.

## నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ గుండాల రాజ్యం

- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపాటు

**సూర్యాపేట,జనవరి 21( వెలుతురు):**
నల్లగొండ జిల్లాలో పోలీస్, కాంగ్రెస్ గుండాల రాజ్యం నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సహా పార్టీ శ్రేణుల అరెస్ట్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి వెంకట్ రెడ్డికి కేటీఆర్ ఫోబియా పట్టుకుంది. కేటీఆర్ ఫోటోచూసినా గులాబీ రంగు చూసినా వెంకట్ రెడ్డికి భయమవుతున్నదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలను వదిలి కావాలనే మున్సిపాలిటీ అధికారులు బీఆర్ఎస్ ఫ్లెక్సీలు చించేశారు. మంత్రి వెంకట్ రెడ్డి సోయిలో లేకుండా ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ÷ంకట్ రెడ్డి మాటలు విని డ్యూటీ చేస్తే అధికారులు ఇబ్బందులు పడుతారన్నారు. పోలీస్ రాజ్యం అమలు చేస్తే చూస్తూ ఊరుకోం. పాలన ఇలానే కొనసాగితే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మంత్రి స్వయంగా ఫోన్ చేసి మాపై కార్యకర్తలను ఉసిగొల్పుతున్నాడు. మున్సిపాలిటీ లో కాంగ్రెస్ నాయకులకు ఏం పని అని ప్రశ్నించారు. చిల్లర దాడులు మమ్మల్ని ఆపలేవన్నారు. కాంగ్రెస్ పాపాల పుట్ట పలుగుతుంది. కాంగ్రెస్ రహిత తెలంగాణా కోసం నల్లగొండ నుంచే ఉద్యమం మొదలవుతుందన్నారు. కాంగ్రెస్ హఠావో తెలంగాణా బచావో నినాదం మొదలైంది. గుర్తుపెట్టుకోండి ..ఇప్పటికైనా మారకపోతే కాంగ్రెస్ మూల్యం చెల్లించక తప్పదన్నారు. గ్రామ సభల్లో కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడుతుంది. రెండు సార్లు ప్రజల దరఖాస్తులు తీసుకుని బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసాల పై ప్రజల తిరుగుబడటం ఖాయమన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అందుకోండి





### - ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు జనవరి 21: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అన్నారు. వారాహి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ RS గార్డెన్లో మంగళవారం పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షల పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అధితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి తగ్గట్టుగా ప్రణాళిక బద్ధంగా చదవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన బాల్య జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్, సైబర్ క్రైమ్, సైకాలజీ ప్రాబ్లమ్స్, మానసిక ఒత్తిడి పైన వక్తలు విద్యార్థులు అవగాహన కలిగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ హసీబుల్లా, సీఐ శ్రీనివాస్, మోటివేషనల్ స్పీకర్ వేణు, రంగినేని పవన్ రిమ్స్ సైకియాట్రిస్ట్ డాక్టర్ ఓం ప్రకాష్, పోటీ పరీక్షల నిపుణులు పురుషోత్తం రెడ్డి, రమణ గౌడ్, వారాహి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సభ్యులు రామగిరి శిరీష్ , బండి ప్రవీణ్ , మహేష్, నిఖిల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులని ఎంపిక చేయాలి

### - ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 21:**
ఈ సమాజంలో చిట్టా చివరి వరుసలో ఉన్న పెద వాళ్లు కు మొదటి ప్రాధాన్యతగా వారికి సంక్షేమ పథకాలు అందాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు మంగళవారం రవీంద్ర నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధానమంత్రి ఆవాస్ యోజన.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంగానే కింద ప్రభుత్వం సాయమైనా రాష్ట్ర ప్రభుత్వం సహాయమైనా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాలన్నారు. చాలామందికి చాలా అనుమానాలు ఉన్నాయని.. కాంగ్రెస్ కు ఓటు వేస్తే బిజెపి ఎమ్మెల్యే గెలిచారని... టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ఆ ఎమ్మెల్యే ఓడిపోయాడు ప్రభుత్వం లేదని.. ఆలోచనలు




ఉన్నాయన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలు, పార్టీల గుర్తులు బిజెపి పార్టీ ఎమ్మెల్యే ఎన్నికైన మాత్రమా బిజెపికి చెందిన వారికే లబ్ధి చేకూరుతుందని అనుకోవద్దన్నారు . కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లకి లబ్ధి జరగాలంటే కుదరదు. ఈ సమాజంలో అత్యంత పేదరికంలో ఉన్న వారికి మొదటగా ప్రాధాన్యం ఇచ్చి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అది పార్టీ ప్రభుత్వం కాదు . ప్రభుత్వం అనేది ప్రజలది.. ప్రజలతోనే ఎన్నుకున్నటువంటి ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నంత మాత్రాన బిజెపి బిజెపి వల్లది కాదన్నారు. ఎవరైతే లబ్ధిదారు దరఖాస్తు చేసుకుంటారు.... నాకు ఇల్లు ఇప్పించండి రూ. 50 వేలు ఇస్తాను అటువంటి ఆలోచన ఈ లబ్ధిదారికి రావద్దు అన్నారు. ఈ ఆలోచన విరమించుకోవాలన్నారు. ప్రజలు ఎన్నో సంవత్సరాల నుంచి కష్టపడితే ఇబ్బందులు ఉన్నారన్నారు. రేషన్ కార్డు గా వచ్చు, ఇందిరమ్మ ఇల్లే కావచ్చు, మీగత పథకాలే కావచ్చు అర్హులైన లబ్ధిదారులను కానటువంటి పేదవాళ్లకు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో . అదనపు కలెక్టర్ శ్యామల దేవి గారు మున్సిపల్ కమిషనర్ రాజు. నాయకులు లాలా మున్నా జోగురవి తదితరులు ఉన్నారు

## ఎపిలో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల ఆసక్తి

**కూటమి ప్రభుత్వంపై నమ్మికతో ముందుకు వస్తున్నారు**

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

**నంద్యాల,జనవరి 21( వెలుతురు):**
కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామిత్తలు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడం, కేంద్ర ప్రభుత్వం ఇటీవల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం 11 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించడం చంద్రబాబు పరిపాలనకు నిదర్శనమని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ .. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం అభివృద్ధి చెందుతున్న నగరాలలో మొదటిది. గత ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు కాకుండా పరిశ్రమలను మూసేందుకు ఎక్కువ కృషి చేసింది. ప్రస్తుత ప్రభుత్వం ఏపీ అభివృద్ధి కోసం ఇతర దేశాలలో ఉన్నటువంటి మన ప్రాంత పారిశ్రామికవేత్తల ద్వారా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తుంది. నెల్లూరు జిల్లా రాయపట్నం ప్రాంతంలో బిపిసిఎల్ ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టులతోపాటు పిన్నాపురం గ్రీన్ పార్క్ ఓర్వకల్లు డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాజెక్టు అలాగే నదుల అనుసంధానంతో రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృత నిశ్చయంతో ఉన్నారు. రానున్న రోజులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తుందని ఆయన అన్నారు. నంద్యాల అభివృద్ధిలో నియోజకవర్గ ప్రజలు సహకరించాలని మన నంద్యాల, మన అభివృద్ధి లో అందరం భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు.

## ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో
# భారీ ఎన్‌కౌంటర్

- ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి
- చలపతి సహా పలువురు అగ్రనేతలను మట్టుబెట్టిన బలగాలు
- నక్సల్స్ లేని భారత్ దిశగా అడుగులు అంటూ అమిత్ షా ట్వీట్



**రాయపూర్,జనవరి21( వెలుతురు ):**
ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ప్రధాన మావోయిస్టులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డ ఉన్నారు. చిత్తూరు జిల్లావాసి అయిన చలపతిపై ప్రభుత్వం గతంలో రూ.కోటి రివార్డు ప్రకటించింది. దీంతో జనవరి 19 రాత్రి నుంచి పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 16కు చేరిందని పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిన్న ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా.. తెల్లవారుజామున జరిపిన గాలింపులో మరో 14 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే భారీస్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. ఇందులో వెయ్యి మంది వరకు భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు తెలుస్తోంది.మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని ఆయన తెలిపారు. ఈ ఎన్ కౌంటర్ నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ లాంటిదన్నారు. మన భద్రతా బలగాలకు ఇదో గొప్ప విజయం అని అమిత్ షా వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో నక్సలిజం చివరి దశలో ఉందని ఎద్దేవా చేశారు. సీఆర్‌పీఎఫ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని షా చెప్పారు. అయితే, ఛత్తీస్‌గఢ్– ఒడిశా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో జనవరి 19వ తేదీ రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ కొనసాగుతుంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 16 మంది మావోలు మరణించగా.. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారని అమిత్ షా పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న బలగాలపై ప్రశంసలు జల్లు కురుపించారు. మన భద్రతాదళాలకు ఇది గొప్ప విజయమని, నక్సల్స్ రహిత భారత్ దిశగా ఇది కీలక అడుగు అని కొనియాడారు. ఈ ఎన్ కౌంటర్ కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డూ, ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు.

## రియల్‌ఎస్టేట్ బ్రోకర్‌పై చేయిచేసుకున్న ఎంపీ ఈటల



**మేడ్చల్ మల్కాజిగిరి,జనవరి21( వెలుతురు):**
రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం సంచలనంగా మారింది. జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిల నగర్‌లో ఎంపీ పర్యటించారు. ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ పేదల భూములు కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ నేపథ్యంలో పేదల భూములు కబ్జా చేయడంతో ఆగ్రహించిన రాజేందర్ స్థిరాస్తి వ్యాపారిపై దాడి చేశాడు. ఇదే సమయంలో ఎంపీ అనుచరులు, బాధితులు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడికి పాల్పడ్డారు. కాగా, రద్దయిన ఏకశిల వెంచర్లో రియల్ బ్రోకర్స్ అమాయక ప్రజలకు ప్లాట్లు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటల బ్రోకర్లపై చేయి చేసుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం

- **పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్ షూట్**



**కాళేశ్వరం,జనవరి21( వెలుతురు):**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం జరిగింది. సాధారణంగా ఆలయంలో సెల్‌ఫోన్‌తోనే ఫొటోలు, వీడియోలు చిత్రీకరించనివ్వరు. అలాంటిది ప్రముఖ పుణ్యక్షేత్రంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్‌ను షూట్ చేశారు. గుడి తలుపులు మూసేసి మరీ గర్భగుడిలో ప్రైవేటు ఆల్బమ్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం దర్శనానికి వచ్చిన భక్తులను సైతం బయటే నిలిపివేయడం గమనార్హం. ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను నిలిపివేసి మరి ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తున్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. ఆలయ పవిత్రతను అధికారులు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ ఆలయం ఉంది. త్రిలింగాల్లో ఇది ఒక ప్రదేశం (ద్రాక్షారామం, శ్రీశైలం). కాళేశ్వరాలయానికి ముక్తేశ్వరాలయం అని పేరు. ఈ ఆలయంలో ఒకే వేదికపై రెండు శివలింగాలు ప్రతిష్ఠించబడినవి. ఒక శివలింగానికి కాళేశ్వరుడు, రెండో లింగానికి ముక్తేశ్వరుడు అని పేర్లు ఉన్నాయి. ఈ ఆలయానికి పిరమిడ్ ఆకారంలో శిఖరం నిర్మించబడి ఉంది (అది ప్రస్తుతం లేదు). ఈ ఆలయానికి ఉత్తరంగా మరొక చిన్న గుడి ఉండేది. అందులో అన్నపూర్ణ దేవి ప్రతిమ ఉండేది. ఇప్పటికీ ఈ ఆలయంలో గణపతి, మత్స్యావతారం, చతుర్ముఖలింగం, సూర్య, విష్ణు, నంది మొదలైన విగ్రహాలు ఉన్నాయి. తెలంగాణలో ప్రసిద్ధక్షేత్రంగా అభివృద్ధి చెందిన దేవాలయం ఇది. కాబట్టి విద్యానాథుడు దీన్ని త్రిలింగ దేశానికి ఒక సరిహద్దుగా కీర్తించాడు.

## బీఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగింపు

- **అధికారులను ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు**
- **బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు**



**నల్లగొండ,జనవరి21( వెలుతురు):**
నల్లగొండలో కేటీఆర్ రైతు మహాధర్నా ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ధర్నాకు పోలీసులు అనుమతించలేదు. అయితే అప్పటికే నల్లగొడ పట్టణంలో ధర్నాకు సంభందించి ఫెక్సీని బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశారు. కాగా, అర్ధరాత్రి వాటిని తొలగింస్తుండగా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించారు. అయినప్పటికి అధికారులు ఫ్లెక్సీని తొలగించారు. కాంగ్రెస్ చెత్త రాజకీయాన్ని ప్రశ్నించేందుకు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేరుకున్నారు. అయినప్పటికి మున్సిపల్ కమిషనర్ స్పందించలేదు. మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తుండటంతో కమిషనర్ ఛాంబర్ లోనే పార్టీ కౌన్సిలర్లు, నేతల్తో కలిసి భూపాల్ రెడ్డి బైఠాయించారు. కాగా, మున్సిపల్ కమిషనర్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ఆందోళనలో హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్యాలయంలోకి కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి రంగ ప్రవేశం చేశారు. బీఆర్ఎస్ నేతలపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. పూల కుండీలు విసురుతూ దాడికి యత్నించారు. కాంగ్రెస్ నేతల దౌర్జన్యంపై పోలీసులు చూస్తూ ఉండి పోయారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మాజీ ఎమ్మెల్యే కంచర్లతో సహా బీఆర్ఎస్ నేతలను బలవంతంగా అరెస్ట్ చేశారు. పోలీసులతో తీవ్ర తోపులాటలో భూపాల్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. అనంతరం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే దాడికి పాల్పడిన కాంగ్రెస్ నేతలు మున్సిపాలిటీ కార్యాలయంలోనే ఉండటం గమనార్హం.

# బలమైన మిత్రబంధమేనా...



**తిరుపతి, జనవరి 21, వెలుతురు:**
రాజకీయాలు అన్నప్పుడు పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు. మొన్నటి ఎన్నికల్లో లభించినంత ప్రజా మద్దతు ఎప్పటికీ ఉండకపోవచ్చు. అలాంటప్పుడు కూటమిగా పోటీ చేస్తే..గత ఎన్నికల్లో వచ్చినంత ల్యాండ్ స్లైడ్ విక్టరీ కాకపోయిన..ప్రభుత్వ ఏర్పాటుకు మాత్రం ఇబ్బంది ఉండదనేది బాబు, పవన్ ప్లాన్‌గా తెలుస్తోంది. సేమ్‌టైమ్ కూటమిగా గెలిచారు..ఎన్నాళ్లు కలిసి ఉంటారు.? మిత్రబంధం ఎప్పటిదాకా.? అన్న ప్రశ్నలకు కూడా తమ కామెంట్స్‌తో క్లారిటీ ఇచ్చేస్తున్నారు టీడీపీ, జనసేన అధినేతలు. పొత్తు ఉంటుంది.. క్షేత్రస్థాయిలో టీడీపీ-బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు కలిసి నడవాల్సిందేనని ఇండికేషన్ ఇస్తున్నారు. మరో 15 ఏళ్లు పొత్తు ఉంటుందని అని పవన్ అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సీఎం అయ్యేదెప్పుడు అనేది పెద్ద క్వశ్చన్‌గా మారింది. పవన్ మాత్రం పదవుల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమంటున్నారు. ఈ టర్మ్‌లోనే రెండున్నరేళ్లు సీఎం పదవి అడగాలని కొందరు సూచించినా అలాంటి షరతులు ఏం పెట్టలేదు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కూటమిగానే రంగంలోకి దిగుతాం. మొన్న గెలిచామని లైట్ తీసుకోవడం లేదు.. ఇంకో పదిహేనేళ్లు టీడీపీతోనే దోస్తీ అంటున్నారు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్. కలిసి కదం తొక్కి మొన్నే సత్తా చాటాం..రాబోయే రోజుల్లోనూ కలిసే నడుస్తాం..నవ్యాంధ్రను ఒక్కో మెట్టుపైకి ఎక్కిస్తామంటూ..కూటమి ఫ్యూచర్‌పై అటు సీఎం చంద్రబాబు, ఇటు డిప్యూటీ సీఎం పవన్ ఫుల్ క్లారిటీతో ఉన్నారు. మరో పదిహేనేళ్లు కలిసే ఉండాలని భావిస్తున్నాం. రెండు రోజుల నుంచి డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలివి. గతంలోనూ కూటమిగానే ముందుకెళ్తామని చెప్పారు పవన్. ఇప్పుడు మరింత గట్టిగా తన వాదనను వినిపిస్తున్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో అనూహ్యంగా పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నేతల మధ్య అక్కడక్కడ విభేదాలు వచ్చాయి. నియోజకవర్గాల్లో మూడు పార్టీల లీడర్లకు కోఆర్డినేషన్ మిస్ అవడంతో పాటు వైసీపీ నుంచి వచ్చే నేతల చేరికల విషయం లోనూ కాస్త గ్యాప్ ఏర్పడింది. అనంతపురంలో బీజేపీ వర్సెస్ టీడీపీ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో టీడీపీ వర్సెస్ జనసేన.. ఇలా పలు జిల్లాల్లో కూటమి నేతల మధ్య గొడవలు రాజకీయంగా ఉద్రిక్తతలకు దారితీశాయి. ఇలాంటి సందర్భాల్లో పొత్తు ఉంటుందని కుండ బద్దలుకొట్టి చెప్తున్నారు పవన్. అయితే నియోజకవర్గాల్లో మూడు పార్టీల నేతల సఖ్యత కుదరకపోవడంతో పొత్తు కష్టమేనన్న వాదనలు వినిపించాయి. అయినా ఎక్కడా కూడా గాడి తప్పకుండా పొత్తు రథం పదిలంగా ముందుకు సాగింది. అయితే పొత్తు విషయంలో బాబు కంటే ముందే పవన్ క్లారిటీతో ఉన్నారు. పలుమార్లు సేనాని ఓపెన్‌గానే స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. ఇంకో పదేళ్లు చంద్రబాబే సీఎంగా ఉండాలని ఆ మధ్య తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు పవన్. బాబు దూరదృష్టితో ఏపీ మరింత డెవలప్ అవుతుందని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత కూటమి ఫ్యూచర్‌పై హస్తిన వేదికగా సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ చర్చనీయాంశం అయ్యాయి. జమిలి ఎన్నికలు వచ్చినా..2029లో ఎలక్షన్స్ జరిగినా కలిసే పోటీ చేస్తాం.. ఇప్పటి నుంచే ఎన్నికలకు రెడీ అవతున్నామంటూ బాబు చెప్పడం హాట్ టాపిక్ అయింది. అధికారంలోకి వచ్చాం..అవసరమైపోయిం దని కాకుండా..కలసి నడిస్తే పార్టీలకు, ప్రజలకు జరిగే మేలోంటి తెలిసిన నాయకులుగా అటు చంద్రబాబు, ఇటు పవన్ బిహేవ్ చేస్తున్నారు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాయి. ఇందులో ఒక్క టీడీపీకి మాత్రమే గెలుపును సొంతం చేసుకునేంత ఓటు బ్యాంకు ఉంది. జనసేనకు పవన్ ఇమేజ్, క్యాస్ట్ ఈక్వేషన్స్‌తో చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ సొంతంగా గెలిచేంత బలం లేదు. అలా అని కీలకం కాదని చెప్పలేం. ఏపీలో గెలుపోటములను డిసైడ్ చేసేంత సత్తా మాత్రం జనసేకు ఉంది. ఇక బీజేపీ అయితే కూటమితోనే అన్నో ఇన్నో సీట్లు సంపాదిస్తూ వస్తోంది. సో ఈ నేపథ్యంలో అధికారంలో ఉండాలని కోరుకునే ఈ మూడు పార్టీలు..కలిసి పోటీ చేస్తేనే పవర్ స్టీరింగ్‌ను పట్టుకోగలవన్నది రాజకీయ నిపుణుల అభిప్రాయం. పొత్తుపై ముందే అలర్ట్ అవడం వెనుక ఇంకో స్ట్రాటజీ ఉందట. ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా అంతో ఇంతో ప్రజావ్యతిరేకత కామన్. డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉండే ఆ ఓటు షేర్ మీదే గెలుపోటములు డిపెండ్ అయి ఉంటాయ్. అందుకే ఎవరిదారి వారిదే అని కాకుండా..లాంగ్ లివ్ కూటమి అంటున్నారు బాబు, పవన్. రాష్ట్రంలో జనసేన, బీజేపీ కంటే టీడీపీ ఓటు బ్యాంకే ఎక్కువ. ఆ పార్టీనే బూత్ స్థాయి వరకు చాలా స్ట్రాంగ్‌గా ఉంది. ఆ తర్వాత ప్రతీ ఊర్లో పవన్‌కు అభిమానులు ఉంటారు. అంత పటిష్టంగా ఉండి కూటమిని లీడ్ చేస్తున్న టీడీపీ, జనసేన అధినేతలే పొత్తు ఉంటుందని పదేపదే చెప్పడం వెనుక పెద్ద ప్లానే ఉన్నట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో కూడా కలిసి నడుస్తామంటే పవన్ సీఎం పదవి ఆశలు వదులుకున్నారా అన్న చర్చ జరుగుతోంది. లేక కూటమిగా పోటీ చేస్తేనే గెలుపు సాధ్యమని భావిస్తున్నారా.? టీడీపీకి అండగా నిలిచి..వాళ్ల మద్దతుతోనే సీఎం పదవిలో కూర్చోవాలని స్కెచ్ వేస్తున్నారా అనేది ఆసక్తికరంగా మారింది. పవన్ కామెంట్స్ నేపథ్యంలో ఏపీ పాలిటిక్స్ రాబోయే రోజుల్లో ఎలా ఉండబోతున్నాయో చూడాలి మరి.

# కొర్రెముల గ్రామంలో కబ్జాదారుల కొర్రలు పీకిన ఎంపీ ఈటల

(మొదటి పేజీ తరువాయి..)
ఉద్యోగులను పట్టుకొని వ్యవసాయ భూమిగా కన్వర్ట్ భూమిగా మార్పు చేసుకున్నారు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు కోర్టుకు వెళితే కోర్టు వెళ్ళితే అక్రమ డాక్టుమెంట్ గా కోర్టు తీర్పు వచ్చింది దీంతో ప్లాట్లు కొన్న వారికి కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చింది, అయితే 2011లో మరోసారి ఇలాంటి ప్రయత్నమే అక్రమ దారులు చేశారు, చేసిన మరోమారు కూడా ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారికి కోర్టు మొట్టికాయలు పడ్డాయి. అయినా వదిలిపెట్టకుండా కొద్దిమంది అధికారుల అండదండలతో. డిపిఓ ను మేనేజ్ చేసి వ్యవసాయ భూమిగా మార్చే ప్రయత్నం చేశారు. మళ్ళీ కోర్టుకు వెళ్తే కోర్టు మళ్ళీ కొట్టి వేసిన అక్రమదారుల ఆగడాలు ఆగడం లేదు,ధరణి వచ్చిన తర్వాత కలెక్టర్ అమాయ్ కుమార్ సహాయం తీసుకొని 9 ఎకరాల భూమిని అక్రమ మార్గంలో పట్టా పొందినట్లుగా తెలి సింది,దాని ఆసరగా పక్కన ఉన్న ప్లాట్లను కూడా దౌర్జన్యంగా కొన్నారు. 2076 ప్లాట్లలో 260 ప్లాట్లను తీసుకున్నారు. ఏకశిలా నగర్ లో 700 ఇల్లు ఉన్నాయి. మిగిలిన వారు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ కి వెళ్తే అనుమతి ఇవ్వడం లేదు. మున్సిపాలిటీ ఎల్ ఆర్ ఎస్ ఇవ్వడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థానిక నాయకులను అడ్డు పెట్టుకొని వందమంది గుండాలను, 10 కుక్కలను ఉసిగొల్పి ప్లాట్ల దారులను ఏకశిలా నగర్ వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆడవాళ్లను ఇష్టమొచ్చినట్లు నానా బుతులను తిడుతున్నారు, దౌర్జన్యం చేస్తున్నారు. గుండాలు ఎంత బెదిరించినా సంయమనం పాటించి పోలీస్ స్టేషన్ కి వెళ్లి బాధితులు కేసులు పెడుతున్నారు. పోచారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ,సీఐ వాళ్లకే సపోర్ట్ చేస్తున్నారు. అక్రమదారుల డబ్బులకు ఆశపడి అధికారులు కబ్జాదారుల పక్షం వహిస్తున్నారు తప్ప పేదల పక్షాన ఆలోచన చేయలేదు. బాధితులందరూ వచ్చి వారిని పెడుతున్న ఇబ్బందులను మొరపెట్టుకున్నారు. నేను వెంటనే సిపి కి ఫోన్ చేసి పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని చెప్పాను. కలెక్టర్ కి ఫోన్ చేసి రోజు ఏదో ఒక కబ్జా మీద ఫోన్ చేయాల్సి వస్తుంది. మీరేం చేస్తున్నట్టు అని అడిగాను. నేనే స్వయంగా వస్తా అని చెప్పా. రాత్రిపూట వాళ్ల గుండాలు ఎంపీ వచ్చి ఏం పీకుతాడు అని చెప్పి మహిళలను బెదిరించారు. టెంట్ వెయ్యొద్దు కుర్చీలు వేయొద్దు మీటింగ్ పెట్టొద్దు అని హుకుం జారీ చేశారంట. రియల్ ఎస్టేట్ బ్రోకర్ పెట్టిన గుండాల హుకుం. రాత్రి పోలీసు వాళ్లకు ఫోన్ చేస్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించినట్లుగా ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు,పొద్దున్నే వచ్చాను వీళ్ళతో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నాను. అందులో ఒక చిరు ఉద్యోగి.40 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకున్నాడు ఈ గుండాలు కూలగొట్టారని నా ఇల్లు చూడమని కోరితే.అటు వెళ్ళాను. 20 మంది గుండాలు బీరు సీసాలు పెట్టి తాగుతూ ఏం చేస్తారు రా అన్నట్టు చూస్తున్నారు.రెండు నెలలుగా మా మీద దుర్మార్గాలు చేస్తున్నారు వీరే అని చూపించగానే.వారి దగ్గరికి వెళ్ళాను. పోలీసు ధర్మాన్ని కాపాడటంలో విఫలమైనప్పుడు.. రెవెన్యూ అధికారులు విఫలమైనప్పుడు.. ప్రజల ఓట్లతో గడిచిన బిడ్డగా..ధర్మాన్ని కాపాడటానికి..వాళ్లకు అండగా ఉండడానికి వానికి పనిష్మెంట్ ఇచ్చాను. నేను దీనిని తప్పుగా భావించడం లేదని ఎంపీ రాజేందర్ తెలిపారు,ప్రజల పక్షాన నిజమైన నిలబడ్డాను అనుకుంటున్నాను. పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రజల ఆస్తులను, ప్రజలను కాపాడటంలో విఫలమైనప్పుడు ప్రజలే తిరగబడతారు. మీరు సిగ్గుపడాలి. ఇంతమంది ఇన్ని రోజులుగా దరఖాస్తులు ఇచ్చినా,కోర్టు తీర్పులు ఉన్నా.. న్యాయం వీరి పక్కన ఉన్నా కూడా న్యాయం కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు అధర్మానికి కొమ్ము కాయడం సిగ్గుచేటు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా ఈటల రాజేందర్ పేర్కొన్నారు,నా 25 సంవత్సరాల జీవితంలో ఎవరిమీద చేయెత్తలేదు. బూతులు తిట్టలేదు. కానీ ఈరోజు వ్యవస్థ చూసిముఖ్యమంత్రి మిమ్మల్ని అడుగుతున్న మీ నాయకుల అండదండలతో ఇదంతా జరుగుతుందని ప్రచారం జరుగుతుందని అంటున్నారు ప్రజలు నిజంగా నీకు ప్రజల మీద ప్రేమ ఉంటే, వారిని రక్షించాలి అనుకుంటే సంపూర్ణమైన ఎంక్వయిరీ చేసి ఎవరి జాగాలని వారికి ఇప్పించే ప్రయత్నం చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు,దీనిలో ఇన్వాల్వ్ అయిన వారి మీద అధికారుల మీదచర్యలుతీసుకోవాలి. వారికి అండగా ఉన్న నాయకులను ఈటల రాజేందర్ హెచ్చరించరు,ఏకశిలా నగర్ మాత్రమే కాదు బాలాజీ నగర్ జవహర్ నగర్ అరుంధతి నగర్.. ఆరు నెలలుగా పేదలు కన్నీళ్లకు పరిష్కారం కోసం తిరుగుతున్నాను. ఇదే నా పని అయ్యింది అంటూ ఎంపీ ఈటల తెలిపారు,ఇవన్నీ చూసిన తర్వాత ఇంత దౌర్జన్యమా ఇంత దుర్మార్గమా అనిపిస్తుంది. ఇదే గ్రామాల్లో జరిగితే తోలు తీస్తారు. ఇక్కడ బయటి నుంచి వాళ్లు బ్రతుకుతున్నారు ఐక్యత ఉండదు భయపడే వాళ్ళు అని వారి భయాన్ని ఆసరా చేసుకుని ఇంత దౌర్జన్యం చేస్తున్నారాని కానీ వారి తరపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్న అని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు,బాధితులు దరఖాస్తు ఇచ్చినా స్పందించిన వారిపై చర్యలు తీసుకోవాలి.

మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేస్తాను: ఎంపీ ఈటల
ఈ సమస్య పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,నవీన్ మిట్టల్ ,కలెక్టర్ మేడ్చల్ ,రాచకొండ పోలీసు కమిషనర్ లకు ఫిర్యాదులు పంపిస్తానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు .40 సంవత్సరాలుగా కోర్టు తీర్పు ఉన్నా కూడా ఆ భూములను అనుభవించకుండా బాధపడుతున్న వారి పక్షాన నేను నిలబడతా. ఏ మాత్రం సోయి ఉన్నా.ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉన్నా.ప్రజల పట్ల ప్రేమ ఉన్నా.వెంటనే స్పందించి ప్రజల ఆస్తులను కాపాడాలని డిమాండ్ చేస్తున్నానని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు,

# మహాకుంభమేళాలో భారీగా పాల్గొంటున్న భక్తులు

- **లక్షలాదిగా తరలివచ్చి పుణ్యస్నానాలు**
- **50 లక్షల మందికి అన్నదానం చేయనున్న ఆదానీ**

**ప్రయాగ్‌రాజ్,జనవరి21( వెలుతురు):**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లాలో మహా కుంభమేళా మరింత వైభవంగా జరుగుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన, ప్రాముఖ్యమైన ఆధ్యాత్మిక సంఘటన లలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ మహాకుంభమేళాకు భారత్‌తోపాటు విదేశాల నుంచి కూడా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. దీంతో కుంభమేళా ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు గౌరవాన్ని పెంచుతుంది. ఈసారి ఈ మహా సంగమంలో దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కూడా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ మహాకుంభ మేళా వేడుకలకు ఓ ప్రత్యేకత తీసుకురాబోతున్నారు. ఆయన త్రివేణి సంగమంలో పూజలు నిర్వహించిన అనంతరం, 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేయబోతున్నారు. ఈ ప్రసాదాన్ని ఆయన స్వయంగా తన చేతులతో పంపిణీ చేయనున్నారు. అదానీ గ్రూప్, ఇస్కాన్, గీతా ప్రెస్‌ల సహకారంతో, మహాకుంభ మేళాలో లక్షలాది మందికి ఉచిత ప్రసాదం, ఆహార సదుపాయాలను అందించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ అదానీ ఈ రోజు ప్రయాగ్‌రాజ్ చేరుకోనున్నారు. అక్కడ ఆయన ఇస్కాన్ పండల్‌లో కొనసాగుతున్న భండారాలో



సేవ చేస్తారు. దీంతోపాటు అదానీ గ్రూప్ పాఠశాలలు, ఆస్పత్రులు, అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఆయన మహాకుంభ మేళాలో 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేసి, సామాజిక బాధ్యతను మరింత ప్రగాఢంగా అనుభూతి చెందనున్నారు. ఈ వేడుకలు సమాజంలో ఆధ్యాత్మికత, విశ్వాసాన్ని పెంచేలా ఉంటాయని చెప్పవచ్చు. మహాకుంభ మేళాలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో.. అనేక మతాల, సాంప్రదాయాల సమ్మిళితంగా మనసులను సాకారం చేసేందుకు ఇది ఎంతో మంచి అవకాశం. అదానీ ప్రస్తుత కార్యాచరణతో భక్తులకు తన సేవలను అందించడంలో భాగంగా, ఇస్కాన్, గీతా ప్రెస్ వంటి సంస్థలతో కలిసి అనేక దాతృత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మహా కుంభమేళా వేడుకల్లో పలు ప్రముఖ వ్యక్తులు కూడా పాల్గొంటున్నారు. ఇటీవలే ఇన్ఫోసిస్ గ్రూప్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన భార్య, రాజ్యసభ ఎంపీ సుధా మూర్తి కూడా ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. సుధా మూర్తి ప్రస్తుతం పరేడ్ గ్రౌండ్‌లో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన మహారాజా టెంట్‌లో బస చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ మహా కుంభమేళాలో 8 కోట్ల 30 లక్షల మందికి పైగా భక్తులు పుణ్యస్నానం చేశారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు ఈ కార్యక్రమం భద్రత కోసం స్థానిక పోలీసులు, పారామిలిటరీ దళాలతో సహా 10,000 మందికి పైగా సిబ్బందిని మోహరించారు. తదుపరి కీలకమైన 'స్నాన్' తేదీలు: జనవరి 29 (మౌని అమావాస్య - రెండవ షాహి స్నానం), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి - మూడో షాహి స్నానం), ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహా శివరాత్రి).

# ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయానికి వచ్చిన సినీహీరో నాగచైతన్య



టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవడానికి ఆర్టీవో కార్యాలయానికి వచ్చాడు. నాగచైతన్య రెన్యూవల్ కోసం ఆర్టీఏ జాయింట్ కమిషనర్ రమేశ్‌ను కలిశాడు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు నాగచైతన్యను డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు తెలుసుకుని రెన్యూవల్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైతూను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆర్టీవో కార్యాలయానికి తరలివచ్చారు. నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాలో నటిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసేందుకు రెడీ అవుతున్నారు.

# బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం

## - దిల్‌రాజ్ భార్య

ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా దిల్ రాజు భార్య తేజస్వినిని అధికారులు బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తేజస్విని మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయన్నారు. బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు. దిల్ రాజు నివాసాలతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాలతోపాటు పుష్ప 2 సినిమా నిర్మాత నవీన్ ఎర్నేని, మైత్రి మూవీస్ కార్యాలయాల్లో కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి



# గోపీచంద్ సినిమా కోసం నలుగురు డైరెక్టర్లు

టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్-లక్ష్మణ్, నాగవెంకట్, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్.గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.



# ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన సైఫ్




బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. గత వారం సైఫ్ ఇంటికి చోరీకి వచ్చిన దుండగుడు నటుడిపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి అనంతరం తీవ్ర గాయాలతో లీలావతి ఆసుపత్రిలో చేరారు. అక్కడ ఆయనకు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఆరు రోజుల చికిత్స అనంతరం ఇవాళ డిశ్చార్జ్ అయ్యారు. వారం పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవాలని సైఫ్‌కు వైద్యులు సూచించారు. అదేవిధంగా ఇన్ఫెక్షన్ అవ్వకుండా ఉండేందుకు ఎక్కువమంది ఆయన వద్దకు రాకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈనెల 16న సైఫ్ ఇంటికి చోరీకి వెళ్లిన దుండగులు ఆయనపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరుసార్లు సైఫ్‌ను దుండగుడు కత్తితో పొడిచాడు. గురువారం తెల్లవారుజామున 2:30 ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే సైఫ్‌ను ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ నటుడికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. మరోవైపు సైఫ్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను శనివారం అర్ధరాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేసి విచారిస్తున్నారు. విచారణలో భాగంగా క్రైమ్‌సీన్ రీక్రియేషన్ కోసం నిందితుడిని సైఫ్ ఇంటి వద్దకు తీసుకెళ్లారు. నిందితుడి వేలిముద్రలను కూడా తీసుకున్నారు.

# ఏసుబాయిగా రష్మిక

## ఆకట్టుకుంటున్న న్యూగెటప్

పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా. గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.




# విజయ్ సినిమా టీజర్ రెడీ




ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ12. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని ఇప్పటికే వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఈ సినిమా టీజర్ ఎప్పుడనే వార్త బయటకు వచ్చింది. ఈ మూవీ టీజర్ రెడీ అయింది. ఫిబ్రవరి 7న టీజర్ విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారు. టీజర్‌లో విడుదల తేదీ చెప్పబోతున్నారంటూ.. మే 30 డేట్‌ను మరోసారి గుర్తు చేసింది పీఆర్ టీం. ఇంకేంటి మరి త్వరలోనే వీడీ12 టీజర్ రాబోతుందన్నమాట. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. వీడీ 12లో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. ఇందులో విజయ్ దేవరకొండ పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. విజయ్ దేవరకొండ ఈ ప్రాజెక్టుతోపాటు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వంలో సినిమా కూడా చేస్తున్నాడు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తోంది.

# హైదరాబాద్ సీపీ మళ్లీ ఫిర్యాదు చేసిన మాధవీలత



బీజేపీ నేత, సినీ నటి మాధవీలత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదం మరింత ముదురుతోంది. తనను ప్రాస్టిట్యూట్ అంటూ పరుష పదజాలంతో దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఇప్పటికే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), తెలుగు ఫిలిం ఛాంబర్‌కు మాధవీలత ఇప్పటికే ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు. జేసీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జేసీ మాటలతో తాను, తన కుటుంబం ఎంతగానో ఇబ్బంది పడిందని ఈ సందర్భంగా మాధవీలత అన్నారు. క్షమాపణ చెప్పానంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. నాయకులు ఇలాంటి భాష మాట్లాడితే ఎలా అని నిలదీశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని జేసీ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అయితే ఆ వేడుకలకు వెళ్లవద్దని.. అక్కడ మహిళలకు రక్షణ ఉండదని మాధవీలత ఒక వీడియో రిలీజ్ చేశారు. దీనిపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాధవీలత ఒక సినిమా యాక్టర్ అని.. యాక్టర్స్ అంతా ప్రాస్టిట్యూట్స్‌నే అని పరుష పదజాలంతో విమర్శించారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో వెనక్కి తగ్గిన జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. తన వయసు 72 సంవత్సరాలు అని.. ఆవేశంలో అలా మాట్లాడానే తప్ప ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో మాట్లాడలేదని వివరించారు. ఎవరి బతుకుదెరువు వారిదేనని అన్నారు. మాధవీలతపై తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని తెలిపారు. మాధవీలతను క్షమాపణలు కోరారు. జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పడంతో ఈ వివాదం ముగిసిపోతుందని అంతా అనుకున్నారు. కానీ మాధవీలత మాత్రం జేసీని క్షమించలేదు. ఆ విషయాన్ని ఎంతలా మరిచిపోదామన్న తన వల్ల కావడం లేదని అప్పట్లోనే ఒక వీడియోను కూడా రిలీజ్ చేశారు. ‘ చాలా ప్రయత్నం చేశా.. కానీ నేను మనిషినే.. నా ఆత్మ గౌరవం మీద జరిగిన దాడి.. నాకున్న బాధను వర్ణించే పదాలు లేవు. ప్రతిక్షణం వేదనతో నిండి ఉంది. కోపం, నిరాశ, ఆవేదన, దుఃఖం.. అన్నీ ఒకేసారి నన్ను కుదిపేస్తున్నాయి.’ అని మాధవీలత అన్నారు. ఎన్నోసార్లు ఎందరో తన ఆత్మవిశ్వాసాన్ని చిదిమివేయాలని ప్రయత్నం చేశారని.. పదే పదే ఇవే మాటలన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఇటీవల జేసీ ప్రభాకర్ రెడ్డిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), ఫిలిం ఛాంబర్‌లో మాధవీలత ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు.

# జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా సంక్రమణ చట్టం రద్దు
- బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కీలక నిర్ణయం



**వాషింగ్టన్, జనవరి21( వెలుతురు):**
అమెరికా గడ్డపై పుట్టినంత మాత్రాన ఇక అమెరికా పౌరులు కారు. వారి తల్లిదండ్రులు అమెరికన్లు అయితేనే వారు అమెరికన్లు అవుతారు. అక్కడికెళ్లి పిల్లలను కనేయడం ద్వారా వారిని ఆ దేశ పౌరులను చేసే చట్టానికి ట్రంప్ చెల్లుచీటీ పలికారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమించాల్సి ఉంటుంది. తాజాగా దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు' అని ట్రంప్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వం వలస విధానంపై తీసుకొనే చర్యలకు ఇది చిహ్నమని నిపుణులు చెబుతున్నారు. ఈసందర్భంగా అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం అందిస్తోందని ట్రంప్ తప్పుగా వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 దేశాలు ఈ విధానంలోనే పౌరసత్వాన్ని అందజేస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ శరణార్థుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఈ విధానం దాదాపు శతాబ్దకాలంగా అమలులో ఉంది. అక్రమ చొరబాటుదారులకు పుట్టిన పిల్లలకూ, టూరిస్టు లేదా స్టూడెంట్ వీసాపై వచ్చిన వారికి అమెరికాలో కాన్పు కాగా పుట్టిన పిల్లలకూ ఈ నియమం వర్తిస్తుంది. కాగా, ఈ విధానాన్ని రద్దు చేసే ప్రయత్నానికి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది.

# గంటల్లోనే నలుగురు సీనియర్ అధికారులపై వేటు

- మరో వెయ్యి మంది ఉద్యోగాలు తొలగిస్తామంటూ హెచ్చరిక
- అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక నిర్ణయం

**వాషింగ్టన్, జనవరి21( వెలుతురు):**
అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే ప్రభుత్వంలోని నలుగురు సీనియర్ అధికారులపై వేటు వేశారు. మరో వెయ్యి మందిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామంటూ ఆయన హెచ్చరించారు. అధ్యక్ష కార్యాలయం ప్రస్తుతం అధికారుల వడపోత పనులు చూస్తోందని ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా ట్రంప్ వెల్లడించారు. 'అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలి. మా విధానానికి అనుగుణంగా లేనివారంతా విధుల్లో కొనసాగలేరు. అలాంటివారిని గుర్తించే పక్రియలో మా అధ్యక్ష కార్యాలయం ఉంది. మునుపటి అధ్యక్షుడి హయాంలో నియమితులైన వారిలో అలాంటి వెయ్యి మందిని తొలగిస్తాం' అని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రెసిడెంట్స్ కౌన్సిల్ ఆన్ స్పోర్ట్స్, ఫిట్‌నెస్ అండ్ న్యూట్రీషన్, నేషనల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అడ్వైజరీ కౌన్సిల్, ప్రెసిడెంట్స్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్‌కు సంబంధించి నలుగురు సీనియర్ అధికారులను ట్రంప్ తొలగించారు. వీరితో పాటు మరో వెయ్యి మందిని తొలగిస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందు.. యూఎస్ క్యాపిటల్‌పై దాడి చేసిన తన మద్దతుదారులకు ఉపశమనం కల్పించారు. వలస వచ్చినవారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. వీటికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు కూడా జారీ చేశారు. పలు కేసుల సుడి గుండాల్లో చిక్కుకొని దోషిగా తేలినా.. పట్టిన పట్టు వదలకుండా రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టారు డొనాల్డ్ ట్రంప్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ.. ఈ విజయంలో తన కుమారుడు బారన్ ట్రంప్ పాత్ర కీలకమంటూ కొనియాడారు. 'నా కుమారుడు బారన్ ట్రంప్ చాలా పొడగరి. యువత ఎలా ఓటింగ్ చేస్తారో అతడికి బాగా తెలుసు. బారన్ సూచనలతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాం. యువత ఓట్లతో 36 పాయింట్లు గెలిచాం' అంటూ ప్రశంసలు కురిపించారు.

# మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

- మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో ఘటన

**మహబూబ్‌నగర్, జనవరి21( వెలుతురు):**




వైద్యం కోసం వెళ్లిన ఓ మహిళపై ఓ నర్సు దాష్టీకం ప్రదర్శించింది. ఇష్టమొచ్చినట్లు తిడుతూ చేయి కూడా చేసుకుంది. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపం చెందిన సదరు మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం ఉదయం ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. దామరగిద్ద మండలం కందేన్‌పల్లికి చెందిన నారమ్మ (32) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. అయితే రాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఓ నర్సు నారమ్మపై దౌర్జన్యం ప్రదర్శించింది. ఆమెను ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా చేయి కూడా చేసుకుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి అని బాత్‌రూంలోకి వెళ్లింది. కానీ ఎంతసేపటికీ బయటకు రావడంతో బంధువులు తలుపులు బద్దలగొట్టి చూడగా ఉరేసుకుని నారమ్మ కనిపించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నర్సు దుర్భాషలాడుతూ చేయి చేసుకుందనే మనస్తాపంతోనే ఆత్మహత్య చేసుకుందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

# వేడెక్కిన ఉత్తర తెలంగాణ రాజకీయాలు



**అదిలాబాద్, జనవరి21( వెలుతురు):**
ఉత్తర తెలంగాణలో త్వరలో పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. అభ్యర్థుల ఖరారుపై కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించింది. ఉత్తర తెలంగాణలో విజయంపై బీజేపీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఉత్తర తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయ హీటెక్కుతుంది. బీజేపీ అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంది. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలా? వద్దా అని మల్లగుల్లాలు పడుతుంది. కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పదవీకాలం మార్చితో ముగుస్తుంది. అయితే మార్చిలోగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ బీఆర్ఎస్ కు సవాల్ విసిరింది. బీజేపీ అభ్యర్థుల ప్రకటనతో కమలనాథులతో పాటు కాంగ్రెస్ బీఆర్ఎస్ లో కదలిక మొదలై ఎన్నికల రాజకీయంపై ఆసక్తికరమైన చర్చ సాగుతుంది. ఉత్తర తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల, టీచర్ ల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. గత కొంతకాలంగా సుదీర్ఘ కసరత్తు చేస్తూ వచ్చిన బీజేపీ నాయకత్వం ఎట్టకేలకు అభ్యర్థిత్వాలను ప్రకటించింది. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంగారెడ్డి జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నేత అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యాసంస్థ అధినేత మల్క కొమురయ్య అభ్యర్థిత్వం ఖరారు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. పండుగ ముందే అభ్యర్థులను ఖరారు చేసి పార్టీ శ్రేణుల్లో జోష్ ను నింపే ప్రయత్నం చేసింది. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో రెండు స్థానాలకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది. ఇక్కడ అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల్లో బీజేపీకి గట్టి పట్టు ఉండటం.. పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటం తమకు కలిసివస్తుందని బీజేపీ భావిస్తున్నది. ఈ క్రమంలోనూ వ్యూహాత్మకంగా అభ్యర్థులను ఎంపిక చేసింది. రెడ్డి సామాజికవర్గం నుంచి ఒకరికి... బీసీ సామాజికవర్గం నుంచి మరొకరికి అవకాశం కల్పించడం ద్వారా సమతూకం పాటించేలా బీజేపీ నిర్ణయం తీసుకున్నదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2019 నుంచి రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ పట్టును పెంచుకుంటూ వస్తుంది. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ లోక్ సభ నియోజకవర్గాల్లో ప్రస్తుతం బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తుంది. బీజేపీ ఎమ్మెల్యే స్థానాలు కూడా అధికంగా ఈ ప్రాంతంలో ఉండటం తమకు అనుకూలమని బీజేపీ అంచనా వేస్తూ అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి వ్యవహరించి ప్రకటన చేసిందని తెలుస్తోంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి మెదక్ జిల్లా సీనియర్ నేత సి. అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మెదక్ జిల్లా రామచంద్రపురం ప్రాంతానికి చెందిన అంజిరెడ్డి వ్యాపారవేత్త, ఉమ్మడి మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షునిగా పని చేశారు. అంజిరెడ్డి సతీమణి శ్రీమతి గోదావరి ప్రస్తుతం బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. అంజిరెడ్డి గత దశాబ్దాలుగా ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. పేదలకు విద్యావకాశాలను పెంపొందించడంతో పాటు గ్రామాల్లో తాగునీటిని అందించడానికి తన ట్రస్ట్ ద్వారా అంజిరెడ్డి పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సుపరిచితులైన అంజిరెడ్డి అభ్యర్థిత్వం ఖరారు తమకు కలిసి వస్తుందనే ఆలోచనతోనే బీజేపీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని తెలుస్తోంది. మంచిర్యాల జిల్లా నేత రఘునాథరావు, కరీంనగర్ జిల్లా సీనియర్ నేత పొల్సాని సుగుణాకర్ రావు కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే అంజిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసే విషయంలో పార్టీ నాయకత్వం అన్ని కోణాల్లో ఆలోచన చేసి నిర్ణయం తీసుకున్నదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిత్వం ఖరారులో బీజేపీ నాయకత్వం అనూహ్య నిర్ణయం తీసుకున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెద్దపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, వ్యాపారవేత్త మల్క కొమురయ్యను ఎంపిక చేయడం వెనుక బీసీ సామాజిక వర్గమే కారణమని చెబుతున్నారు. మల్క కొమరయ్య స్వస్థలం పెద్దపల్లి, విద్యారంగ అభివృద్ధి కోసం తనవంతు కృషిగా పాఠశాలలను స్థాపించారు. నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో గణనీయమైన కృషి చేశారని పార్టీ భావిస్తోంది. పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్ లో విద్యాసంస్థలను స్థాపించారు. ప్రస్తుతం పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ హైదరాబాద్ చైర్మన్ గా ఉన్నారు. అకడమిక్ అడ్మినిస్ట్రేటర్, అధ్యాపకుడిగా గుర్తింపు ఉన్నది. తనకున్న అపారమైన అనుభవంతో తెలంగాణలో విద్యా నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనతో ఉన్నారు. గత ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి టికెట్టు ఆశించగా ఈటెల రాజేందర్ కు కేటా మయించడంతో ఆయన విజయం కోసం తనవంతుగా కృషి చేశారు. పార్టీ పెద్దల వద్ద కూడా పరిచయాలు ఉండటం.. విద్యావేత్తగా ముద్రపడి ఉన్న నేపథ్యంలో బలమైన బీసీ సామాజికవర్గానికి చెందిన వారు కూడా. అధిష్టానవర్గం కొమురయ్య అభ్యర్థిత్వానికి సానుకూలంగా స్పందించిందని తెలుస్తోంది. బీజేపీ అభ్యర్థులను ఎంపిక చేయడంతో టిక్కెట్ ఆశించి భంగపడ్డ కమలనాధులు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. టికెట్ తమకే వస్తుందని కరీంనగర్ చెందిన బీజేపీ సీనియర్ నేత పొల్సాని సుగుణాకర్ రావు, మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రఘునాథ్ ప్రచారం కూడా సాగించారు. తీరా టైమ్ కు టికెట్ రాకపోవడంతో సుకుణాకర్ రావు పార్టీ పెద్దల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 45 ఏళ్లుగా బీజేపీ పార్టీలో కొనసాగుతున్న తనకు బహుమానం ఇదేనా అని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. బిజేపి లో ఉండడంతో ప్రాణహాని ఉన్నప్పటికీ భయపడకుండా వెనుకడు వేయకుండా కార్యకర్తలకు తోడుగా ముందుకెళ్ళానని, పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమానైనా విజయవంతంగా చేపట్టానని తెలిపారు. ఇతర పార్టీల నుంచి అవకాశాలు వచ్చిన సైద్ధాంతిక నిబద్ధతతో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇలాంటి సమయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎప్పటినుంచో ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. తనలాంటి వారిని విస్మరించి, పార్టీ బలోపేతమైన తర్వాత చేరిన వారికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడం బాధాకరమని సుగుణాకర్ రావు నిర్వేదం వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లోను ఇదే వైఖరి అవలంబించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అదే సంస్కృతిని మళ్లీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సైతం అవలంబించడం దురదృష్టకరమని వాపోయారు. ఈ విధమైన సంస్కృతి పార్టీ శ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదని సూచించారు.

ఈ విషయంలో అధిష్టానం పునర్ ఆలోచించి తనకు టికెట్ కేటాయించాలని సుగుణాకర్ రావు విజ్ఞప్తి చేశారు. తిరిగి తనకు టికెట్ కేటాయిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి వస్తానని సుగుణాకర్ రావు స్పష్టం చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ముందే ప్రకటించాయి. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలకు కమలం పార్టీ ముందుగా అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్, బీఆర్ఎస్ కు సవాల్ విసిరింది. కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసే కసరత్తు చేస్తోంది. పట్టభద్రుల అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందరావు, ప్రసన్న హరికృష్ణ టికెట్ ఆశిస్తుండగా సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మరోమారు తమ అభ్యర్థిగా ఖరారు చేసి పార్టీ అధిష్ఠాన వర్గానికి నివేదించింది. అయితే కాంగ్రెస్ అధిష్టానం నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోవడంతో జీవన్ రెడ్డి పోటీలో ఉంటారా లేదా అన్నది అనుమానమేనని ప్రచారం జరుగుతోందిపరిణామాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మరింత ఒత్తిడిలో పడింది. బీఆర్ఎస్ నుంచి మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, డాక్టర్ బీఎన్.రావు, ట్రస్మా నాయకుడు యాదగిరి శేఖర్ రావు టికెట్ ఆశిస్తు ప్రచారం సాగిస్తున్నారు. బిఆర్ఎస్ అధిష్టానం మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎటువంటి ఆలోచన చేస్తున్నదో ఇటు పార్టీ నేతలకుగాని.. అటు కార్యకర్తలకు గాని అంతుబట్టడం లేదు. అసలు పోటీలో ఉంటామో లేదో కూడా తెలియకపోవడం పార్టీ వర్గాలను మరింత ఆందోళనకు గురి చేస్తోంది. పార్టీ ముఖ్య నేత కేటీఆర్ కేసుల్లో ఇరుక్కోవడం.. కేసీఆర్ బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఎన్నికల్లో అభ్యర్థులను ప్రకటించి ప్రచార బాధ్యతలు తీసుకునే అవకాశం ఉందా అనే దానిపై కూడా ఆ పార్టీలో ఇప్పుడు చర్చ జరుగుతోంది. కేవలం పోటీకి బీఆర్ఎస్ విముఖత ప్రదర్శిస్తే పార్టీ మనుగడ ప్రమాదంలో పడే అవకాశం లేకపోలేదనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతున్నది. పార్టీ క్యాడర్ కూడా ఇటు కాంగ్రెస్.. అటు బీజేపీ వైపు చీలిపోయే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనిపై బీఆర్ఎస్ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

# రిపబ్లిక్ పరేడ్ కి ఇండోనేషియా అధ్యక్షుడు...





**న్యూఢిల్లీ, జనవరి21( వెలుతురు):**
ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో హాజరుకానున్నారు. సుబియాంటో జనవరి 25, 26 తేదీలలో భారతదేశంలో ఉంటారు. గత సంవత్సరం గణతంత్ర దినోత్సవంసం దర్భంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, 2023లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫట్టా అల్-సిసి భారతదేశాన్ని సందర్శిం చారు. భారతదేశంలో జనవరి 26 సందర్భంగా ముఖ్య అతిథిని ఆహ్వానించే సంప్రదాయం 1950 నుండి ప్రారంభమైంది. ఈ సంవ త్సరం ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటోభారత పర్యటన అనేక విధాలుగా ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. అటువంటి పరిస్థితిలో.. భారతదేశం ముఖ్య అతిథిని ఎలా ఎంచుకుంటుంది.. సుబియాంటో భారత పర్యటనను ఎందుకు ప్రత్యేకంగా పరిగణిస్తారు అనేది ప్రతి ఒక్కరి మదిలో మెదిలే ప్రశ్న. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిని ఎంపికచేయడం భారతప్రభుత్వానికిఎంతో ప్రాముఖ్య మైన అంశం. ఇది ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో.. అంతర్జాతీయ సంబంధాల్లో కీలక పాత్ర పోషించడంలో సహాయపడు తుంది. ఈ ప్రక్రియలో ప్రధానంగా పలు అంశాలను పరిశీలిస్తారు.

ద్వైపాక్షిక సంబంధాలు: ఒక దేశంతో భారతదేశానికి ఉన్న రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, రక్షణ, సాంస్కృతిక సంబంధాలను పరిగణనలోకి తీసుకుంటారు.

ఉదాహరణకు.. ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉండడం లేదా రెండు దేశాల మధ్య సాంప్రదాయ బంధం ఉండటం.

గ్లోబల్ స్థితి: అతిథి దేశం ప్రపంచ రాజకీయాల్లో లేదా ఆర్థిక వ్యవస్థలో ప్రాముఖ్యమైన దేశమై ఉంటే ఆ దేశ నాయకుడిని ఆహ్వానించడం ద్వారా భారతదేశం తమ వ్యూహాత్మక ఆవశ్యకతలను ముందుకు తీసుకెళ్తుంది. ప్రధానమంత్రి, రాష్ట్రపతి చర్చలు: ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి, రాష్ట్రపతి చర్చించిన తర్వాత అతిథి ఎంపిక జరుగుతుంది. ఇది మంత్రివర్గంలోని ఇతర సభ్యులతో కూడిన చర్చల అనంతరం నిర్ధారించబడుతుంది.

అంతర్జాతీయ సంబంధాల ప్రభావం: గణతంత్ర దినోత్సవ వేడుకల నిమిత్తం ముఖ్య అతిథిని ఆహ్వానించడం ద్వారా సంబంధిత దేశంతో భారత్ వ్యూహాత్మక సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, లేదా దక్షిణ అమెరికా వంటి ప్రాంతాలలో భారత్ దృష్టి పెట్టిన దేశాలను ఎంపిక చేస్తుంది.

విదేశీ అతిథులకు అత్యున్నత గౌరవం: భారతదేశానికి ముఖ్య అతిథిగా ఒక విదేశీ నాయకుడిని చేయడం అత్యున్నత గౌరవం. ఆయన అన్ని గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉంటారు. ఆయనకు 21 తుపాకీలతో సెల్యూట్ ఇవ్వబడుతుంది. ఆయనకు రాష్ట్రపతి భవన్‌లో గౌరవ వందనం సమర్పించారు. సాయంత్రం భారత రాష్ట్రపతి ఆయన గౌరవార్థం ప్రత్యేక స్వాగతం పలుకుతారు. ఆయన రాజ్ ఘాట్ ను సందర్శించి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. ప్రధానమంత్రి ఆయన గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అందులో ఉపరాష్ట్రపతి, విదేశాంగ మంత్రితో సహా అనేక మంది ప్రముఖులు ఆయనను కలుస్తారు. ఈ కారణంగానే ముఖ్య అతిథికి ఇచ్చే గౌరవం అనేక విధాలుగా చాలా ప్రత్యేకమైనది. ఏ ప్రపంచ నాయకుడికీ దీన్ని ఇలా సాధించే అవకాశం రాదు. సుదీర్ఘ ప్రక్రియ తర్వాత ముఖ్య అతిథి పేరు నిర్ణయించబడుతుంది. ఇండోనేషియా అధ్యక్షుడు ఎందుకంటే .. ఇండోనేషియా దక్షిణ ఆసియాలో ఉన్న ప్రముఖ దేశం, భారతదేశానికి ప్రధాన వ్యాపార భాగస్వామి. రెండు దేశాల మధ్య సాంస్కృతిక, వ్యాపార సంబంధాలు 2,000 ఏళ్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇండోనేషియా సముద్ర మార్గాలలో అత్యంత వ్యూహాత్మకమైన స్థానం కలిగి ఉంది. రెండూ దేశాలు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, వాణిజ్యం, వ్యూహాత్మక కూటములను బలోపేతం చేసుకునే దిశగా ఉన్నందున, ఈ ఆహ్వానం వ్యూహాత్మకంగా కూడా ఎంతో ప్రాముఖ్యమైనది. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిని ఆహ్వానించడం కేవలం సాంప్రదాయ ప్రక్రియ మాత్రమే కాదు, దేశాల మధ్య ఉన్న సంబంధాలను బలోపేతం చేసేందుకు కీలక ఉదాహరణ కూడా.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com